# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 256 | జూలై 20, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




## రైతులకు డబుల్ బొనాంజా

### వెంటనే కొత్త రుణాల మంజూరు.. భట్టి కీలక ఆదేశాలు



- తొలి విడుతలో లక్షలోపు వ్యవసాయ రుణాల మాఫీ
- తొలి మూడు స్థానాల్లో అందోల్, హుస్నాబాద్, కల్వకుర్తి
- నా 16 ఏళ్ల రాజకీయ జీవితంలో మరుపురాని రోజు
- రుణమాఫీకి పాస్‌బుక్కే కొలబద్ద
- పదేళ్ల అధికారంలో ఉండి రూ.21 వేల కోట్లు మాఫీ చేయలేకపోయారు
- సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం
- నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత
- వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో ముఖాముఖి

10

హైదరాబాద్:
ఆగస్ట్ 15లోగా రైతు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినదానికంటే ముందుగానే ఆ ప్రక్రియను ప్రారంభించింది. మూడు విడుతల్లో రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం గురువారం తొలి విడుతలో లక్ష లోపు రుణాలు ఉన్న రాష్ట్రంలోని 110 నియోజకవర్గాల పరిధిలోని

## బాధ్యతగా పనిచేయాలి

- అధికారులు మరింత బాధ్యతగా పనిచేయాలి
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- వర్షాకాలంలో అప్రమత్తంగా వ్యవహరించాలి
- జిల్లా అధికారులు గ్రామాల్లో పర్యటించాలి
- గ్రామాల్లో పచ్చదనం స్వచ్ఛదనం డ్రైవ్
- వన మహోత్సవంలో పండ్ల మొక్కలకు ప్రాధాన్యత
- ప్రతి ఇంటికి పండ్ల మొక్కల పంపిణీ
- డిఆర్డిఓ, డిపిఓ ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సీతక్క

10

హైదరాబాద్
స్థానిక ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగిసినందున పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు మరింత శ్రద్ధతో, బాధ్యతతో పని చేయాలని పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేసారు. వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి క్షేత్ర స్థాయి సిబ్బందికి సలహాలు, సూచనలివ్వాలని తెలిపారు. సరిగా విధులు నిర్వర్తించని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

### గ్రూప్ - 2 ఎగ్జామ్ వాయిదా..

హైదరాబాద్ : ఆగస్ట్ 7, 8 తేదీల్లో జరగాల్సిన పరీక్ష.. డిసెంబర్‌కు వాయిదా వేసిన ప్రభుత్వం..గ్రూప్ - 2 లో 783 పోస్టులు, దరఖాస్తు చేసుకున్న 5.51 లక్షల మంది అభ్యర్థులు..నిన్న అభ్యర్థులతో చర్చలు జరిపిన ప్రభుత్వం.. పోస్టులు పెంచి ఎగ్జామ్ వాయిదా వేయాలని డిమాండ్ చేసిన అభ్యర్థులు.. పోస్టులు పెంచుతారా లేదా అనే దానిపై అనుమానం..!!

## త్వరలో కొత్త రేషన్ కార్డులు

- లబ్ధిదారులకు త్వరలో కొత్త రేషన్ కార్డులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల లో 25 వేల కోట్ల రైతు రుణమాఫీ మాత్రమే చేస్తే. కాంగ్రెస్ 8 నెలల్లోనే 31 వేల కోట్ల రైతు రుణం తీర్చబోతోందన్నారు. ఈరోజు రెవెన్యూ అధికా రులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.మాట్లాడుతూ..తెల్ల రేషన్ కార్డుతో సంబం ధం లేకుండా ఇక నుంచి ఆరోగ్యశ్రీ అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులను వేర్వేరుగా ఇస్తున్నట్లు చెప్పారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సైతం ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.
అందుకు సంబంధించిన విధివిధానాలను త్వరలో వెల్లడిస్తామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..



## ప్రజా పాలనలో అవినీతికి అస్కారం లేదు

- అధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించాలి
- అవినీతికి పాల్పడితే సహించేది లేదు: మంత్రి జూపల్లి



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అవినీతికి అస్కారం లేదని, అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. వీపనగండ్ల మండలంలో వివిధ అంశాలపై అధికారులతో మంత్రి విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. మహిళా సమాఖ్య, రైతులు, స్థానిక ప్రజల సమస్యలపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో గాడి తప్పిన వ్యవస్థను బాగు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అవినీతికి తావు లేదనే సందేశం పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు వెళ్లాలన్నారు. ఎట్టి పరిస్థితిల్లో అవినీతిని సహించేదిలేదని పునరుద్ఘాటించారు. లంచాలు అడిగితే తన దృష్టికి తేవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని భరోసానిచ్చారు. బీమా, జూరాల నీటి పారుదల ప్రాజెక్ట్ ల ఆయకట్టుకు సక్రమంగా సాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మోటార్లకు కనెక్షన్లు ఇవ్వడంలో, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడంలో జాప్యం చేయరాదని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు.

## విపత్తులు వచ్చినప్పుడే సమర్థత బయటపడుతుంది



- వరద ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి'
- ఏపీలో భారీ వర్షాలు
- మరింత బలపడనున్న అల్పపీడనం
- విపత్తుల సంస్థ హెచ్చరిక
- జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో సమీక్షలో పాల్గొని
- జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు
- అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్‌గా పనిచేయాలని సూచించారు.

భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులతో సీఎం రివ్యూ చేశారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్?లో జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ : భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ ద్వారా వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం సూచించారు. ముందస్తు ప్రణాళికతో పని చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ ఏడాది లో ఇప్పటి వరకు సాదారణ వర్షపాతం 185 మిల్లీ మీటర్లకు గాను 244 మిల్లీ మీటర్లు నమోదైందని, రాష్ట్ర వ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదైందని అన్నారు. 13 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయిన ప్రాంతాలు కూడా ఉన్నాయన్నాన్న సీఎం చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించగలుగుతాం : గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీన పడ్డాయని, వీటిపై దృష్టి పెట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు వచ్చినప్పుడే పని తీరు, సమర్థత బయటపడుతుందని వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్?గా పని చేయాలన్నారు. వర్షాలు, వరదలు వచ్చిన తరువాత కాకుండా వాతావరణ శాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించగలుగుతామని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విషయంలో గతంలో ఉన్న వ్యవస్థలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం నాశనం చేసిందని మళ్లీ వాటిని యాక్టివేట్ చేయాలని సూచించారు.

# భీంగల్ లో ఎమ్మెల్యే,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లను ఘనంగా సన్మానించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

**- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం ధైర్యంగా ఉండండి**

**- బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 19 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోమాజీ మంత్రిబోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి, కార్పొరేషన్ పదవులు పొందిన మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కి, కార్పొరేషన్ పదవి పొందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డికి, రాష్ట్ర కిషన్ కేతు అధ్యక్షులు కార్పొరేషన్ పదవి పొందిన అన్వేష్ రెడ్డికి, భీంగల్ మండలంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగత పలికి, భారీగా ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. భీంగల్ మండలంలో గల సహస్ర గార్డెన్ నందు బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో, ఇటీవల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లుగా మినరల్ డెవలప్మెంట్ చైర్మన్గా నియమింపబడిన మాజీ బాల్కొండఎమ్మెల్యేఈరవత్రి అనిల్ కి,తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమింపబడిన మానాల మోహన్ రెడ్డికి,వితనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డికి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ కి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మట్కాడుతూగతంలో మాజీ సీఎం. కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయక, విద్య ,వైద్య, వ్యవసాయ రంగాలను, నిర్వీర్యం చేసస్తూ కేవలం దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని,ప్రజలు సొంత భూమిపై లోన్ తీసుకోకుండా ధరణితో మోసం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మేలు చేసే విధంగా రుణమాఫీ చేస్తున్నారని, మాట ఇచ్చిన విధంగా ధరణి వల్ల కాకుండా ప్రజల భూములు, ప్రజలకు చెందాలని అధికారుల వద్ద సమస్యలు పరిష్కరించే విధంగా రేవంత్ రెడ్డి కార్యాచరణ సిద్ధం చేశారని ఆయన అన్నారు. మాజీసీఎం. కెసిఆర్ పది సంవత్సరాలలో లక్షల రూపాయలు లోన్లు తీసుకువచ్చి, అన్ని వ్యవస్థలను నాశనం చేసారని, రేవంత్ రెడ్డి ఇచ్చిభ మాట ప్రకారంగా జిల్లాలో 44,600 రైతు కుటుంబాలకు లక్ష లోపు రుణమాఫీ చేశారాణి, అదేవిధంగా ఆగష్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు.రైతులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.రైతులు ధైర్యంగా ఉండాలని,అదేవిదంగా విద్య రంగంలో ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండ,ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు.,పార్టీ కోసం పనిచేసిన వారికీ గుర్తింపు ఉంటుందని, వారికి పదవులు దక్కే విదంగా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలనో ఎంతో అభివృద్ధి చేసి దేశాన్ని అభివృద్ధి చేస్తే,బీజేపీ దేశాన్ని అడుగునకు తొక్కేసిందన్నారు. ప్రతి దానిపై జీఎస్టీ, వేసి మనకు చేసిన అభివృద్ధి ఏమి లేదు. సోనియా గాంధీ కుటుంబం 20 సంవత్సరాలుగా ప్రధానిగా ఉన్న సొంత ఇల్లులేదని, కానీ మోడీ పది సంవత్సరాలలో ఎంతో సంపాదించడాని ఆయన అన్నారు. బాల్కొండ నియోజకవర్గానికి మూడు రాష్ట్ర పదవులు వచ్చినందుకు అన్ని స్థానిక సంస్థల్లో విజయం సాధించాలని, అందరు బాధ్యతతో కలిసి పని చేయాలనీ ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఖనీజాభివృద్ధి చైర్మన్ ఈరావత్రి అనిల్ మాట్లాడుతూ, ఈ పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకున్నా కార్యకర్తలు పడ్డ కష్టాలను ,మేము చూశామని, పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి అందదండగ ఉన్నారని, ఎన్ని అవంతరాలు వచ్చిన,అవకాశాలు వచ్చిన పార్టీ వదలని నేత సుదర్శన్ రెడ్డి అని,పది సంవత్సరాలుగా బి.ఆర్.ఎస్. పార్టీఎన్ని కష్టాలు పెట్టిన, వేధించిన,భయపడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు నిలబడ్డారని, అందుకే మీరంటే నాకు అభిమానం అని అయన అన్నారు.ఎప్పడికి కాంగ్రెస్ కార్యకర్తలను వదిలి పెట్టమని హామీ ఇచ్చారు. కార్యకర్తల బుణం తీర్చుకుంటానని, రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైనప్పుడు రాష్ట్ర ప్రజలుప్రజలు ఆయనను నమ్మినరాని, కెసిఆర్ ను ఎదుర్కోవాలంటే అది కేవలం రేవంత్ రెడ్డి వల్లనే సాధ్యమని ప్రజలు నమ్మి, విశ్వశించి సుదర్శన్ రెడ్డి , మానాల మోహన్ రెడ్డి, నేను రేవంత్ రెడ్డి పక్షాన నిలబడి సరైన నిర్ణయం తీస్కున్నామని, ఎన్ని వ్యక్తిగత ఇబ్బందులు వచ్చిన రేవంత్ రెడ్డి కార్యకర్తల కష్టాలు తీర్చాగలడని, నమ్మి అయన వెంట నిలిచామని, బాల్కొండ నియోజకవర్గలోని కాంగ్రెస్ నాయకులకు సహాయం చేయాల్సిన బాధ్యత మన పైన ఉందని ఈరవత్రి అని అన్నారు. కానీ తెరాస నాయకులకు ఏవిధంగా ప్రజల డబ్బును దోచుకుందామనే ఆలోచన ఉంటే కాంగ్రెస్ నాయకులకు మాత్రం ప్రజలకు సేవ చేయాలనే ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి రైతుల కళ్ళలో ఆనందం నింపారాని, ఈ రోజు మనం అందరం ప్రజల మధ్యలో తిరుగుతున్నాం అంటే, అది రేవంత్ రెడ్డి వల్లనే అని ఆయన అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రజల కష్టాలు తెలిసిన సామాన్య వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నడని, కాంగ్రెస్ పార్టీలో వారసత్వ రాజకీయాలు ఉండవని, కాంగ్రెస్ పార్టీకి చేసే కృషి వల్లనే గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు ధైర్యం ఇవ్వడానికే ఈ కార్యక్రమం జరిగిందన్నారు. కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి వ్యక్తికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఎంతో అద్భుతమైన రోజు అని, ఈ రోజును ఎన్నటికీ మరువలేనిదని, సుదర్శన్ రెడ్డి వల్ల నా జీవితమే రాజకీయంగా మలుపు తిరిగిందని, నాకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నాకు అవకాశం ఇచ్చారని, నేను చేసిన ప్రతి పోరాటం లో అండదండగ వుండి సహకారం అందించారని, సుదర్శన్ రెడ్డి నాకు ఎన్ని అవకాశాలు ఇచ్చారని అయన అన్నారు. బాల్కొండ నియోజక వర్గ నాయకులు నాకు ఎంతో సహకరించారని , నిజామాబాద్ లో చేసిన ప్రతి పోరాటానికి బాల్కొండ నుండి అనేక మంది వచ్చి నా విజయంలో పలుపంచుకున్నారు. ప్రతి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏ పని చెప్పిన వంద శాతం పూర్తి చేసారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నర్సారెడ్డి, దేవరెడ్డి, రాములు, ముత్యం రెడ్డి,సుంకేటా రవి, బోదిరే స్వామి, జేజే నర్సయ్య. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేసారు. నాకు వచ్చిన ఈ పదవిలో అందరి కృషి వుంది అని, కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన అందరిని కాపాడాల్సిన బాధ్యత పెద్దల పైన ఉందని సుదర్శన్ రెడ్డి తో అన్నారు. గ్రామ గ్రామాన రైతు రుణమాఫీ గురించి తెలపాలని మానాలమోహన్ రెడ్డి అన్నారు.

తహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ ఈ రోజు చేస్తున్న సన్మానం ప్రతి కార్యకర్తకు చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాట తప్పకుండ చెప్పిన విధంగా రైతు రుణమాఫీ చేసారు, రాబోయే కాలంలో రేవంత్ రెడ్డి గారు కార్యకర్తలకు అండగా ఉంటారని తెలిపారు.వితనాభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ నాకు పదవి వచ్చింది అంటే ఆది కార్యకర్తల గొప్పతనమే అని, కిసాన్ కాంగ్రెస్ విభాగంలో రైతు సమస్యల పట్ల చేసిన పోరాటాలు చూసే కాంగ్రెస్ పార్టీ నాకు పదవి ఇచింది, రైతు రుణమాఫీ అనేది దేశ చరిత్రలోనే మరువలేనిది, ఒకేసారి రెండు లక్షులు చేయడం అనేది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైంది కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత సంబురాలు చేయాలనీ అయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి,గొర్త రాజేందర్,నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు,భీమ్గల మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి,బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మెండోర ముత్యం రెడ్డి,కమ్మర్పల్లి సుంకేత రవి,వేల్పూరు నర్సారెడ్డి,ఎర్గట్ల దేవరెడ్డి,మోర్తాడ్ ముత్యాల రాములు, ముప్కల్ ముత్యం రెడ్డి,రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగా ప్రసాద్,రత్నాకర్,మర ఛంద్ర మోహన్,చంద్రు నాయక్, ఇట్టం జీవన్,కుంట రమేష్, జే.జే. నర్సయ్య,రంగు అనిల్ గౌడ్,మరియు అన్ని విభాగాల అధ్యక్షులు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవడానికి తొలిమెట్టు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 19: ప్రారంభించి రుణ మాఫీని ప్రారంభించినందుకు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సార్ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన రైతన్నలతో కలిసి సంబరాలు నిర్వహించాలని చెప్పడంతో ఈరోజు ఉదయం వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులం అందరం కలిసి గ్రామ రైతులతో డప్పు చప్పులు బ్యాండ్ మేళం తో ఊరు మొత్తం ర్యాలీ నిర్వహించి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అలాగే రైతులకు మిఠాయి తినిపిస్తూ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ విధంగా యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసి నడ్డి విరిచింది పేరుకు మాత్రం రైతుబంధు వేస్తూ మోసం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మూడు గ్యారెంటీలు ఉచిత బస్సు ప్రయాణం 500 కే గ్యాస్ సిలిండర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వర్తింప చేసారు.

# విద్యను మించిన ఆస్తి లేదు విద్యాదానాన్ని మించిన దానం లేదు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 19: సౌదీ అరేబియాలోని ఖాస్సిమ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న హైదరాబాద్ వాసి డాక్టర్ శ్రీదేవి మరియు వారి భర్త సురేష్ మల్లెమోని గూడ, బుద్లాపూర్ ,బ్రహ్మణ్పల్లి, రావులపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికి నోటు పుస్తకాలు డోనేట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ ఎంఈఓ హరించంద్ర సార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోగలరని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. చాలా ఊర్లలో పాఠశాలలో చాలా పేద విద్యార్థుల ఉంటారు. వారికి నోట్ బుక్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా చాలా స్కూల్ లో పేద విద్యార్థులు ఉంటారు వారికి కూడా ఇస్తే బాగుంటుందని భవిష్యత్ లో ఇంకా అనేక మంది పేద విద్యార్థులకు మీరు సేవ చెయ్యాలని పేర్కొన్నారు. డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి మంచి ఉద్యోగాలలో గొప్పగా స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం లాల్య నాయక్ సార

# హరీష్ రావు రాజీనామా పత్రం రెడీ ఉంచుకో

**- మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19: మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు రాజీనామా పత్రాన్ని రెడీ చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆగస్టు 15 లోపు రూ 2లక్షల రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో, హరీష్ రావు విసిరిన సవాలును స్వీకరించి రాజీనామా చేయాలని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో పెట్రోలు పోసుకొని అగ్గిపెట్టె దొరకక ఆడిన నాటకాలు ఇప్పుడు సాగవని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించిందని, దశలవారీగా ఎన్నికల హామీలో ఇచ్చిన వాగ్దానాలను ప్రజలకు చేరే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని, మరోసారి రుజువైందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నిక కన్ను లొట్ట పోతే, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు రెండు కళ్ళను తీసేశారని, అయినా బి ఆర్ ఎస్ నాయకులకు తెలిసి రావటం లేదని, ఇలాగే ప్రవర్తిస్తే రానున్న రోజు ప్రజలు గ్రామాలనుండి తరిమికొట్టే రోజులు వస్తాయని పేర్కొన్నారు. ఇకనైనా ప్రతిపక్ష హోదాను పోషిస్తూ, ప్రభుత్వానికి మంచి సూచనలిస్తూ ప్రజా అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

# తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు

- 17 కోర్సులు, ఏటా 20 వేల మందికి శిక్షణ
- హైదరాబాద్ లోనే మెయిన్ క్యాంపస్.. కంపెనీల భాగస్వామ్యం
- యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- ఈ బడ్జెట్ సమావేశాల్లోనే అసెంబ్లీలో బిల్లు పెట్టే యోచన
- స్కిల్ వర్సిటీ ముసాయిదాకు
  పలు మార్పులు సూచించిన సీఎం





తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 19: తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్యాల శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించే సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు, నిర్వహణకు ఎంత ఖర్చు అయినా భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ పేరు ఖరారు. స్కిల్ యూనివర్సిటీపై సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్సిటీలను పరిశీలించి, తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర పరిశ్రమల విభాగం నమూనా ముసాయిదాను తయారు చేసింది. ఈ యూనివర్సిటీలో నిర్వహించే కోర్సులు, వాటి వ్యవధి, నిర్వహణకు అవసరమయ్యే మౌలిక వసతులు, నిర్వహణకు అవసరమయ్యే నిధులు, వివిధ కంపెనీల భాగస్వామ్యంపై పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శించారు. కొత్త యూనివర్సిటీ 'తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ' అని పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. 17 కోర్సులు, ఏటా 20వేల మందికి శిక్షణ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో (పీపీపీ మోడల్లో) స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పుతారు. లాభాపేక్ష లేకుండా స్వయం ప్రతిపత్తి ఉండేలా దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మూడు నాలుగేండ్ల కాల వ్యవధి ఉండే డిగ్రీ కోర్సులతో పాటు ఏడాది డిప్లొమా, మూడు నుంచి నాలుగు నెలల వ్యవధి ఉండే సర్టిఫికెట్ కోర్సులు ఇందులో నిర్వహిస్తారు. తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న వివిధ రంగాలు, పరిశ్రమల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ఎంపిక చేశారు. మొత్తం 17 ప్రాధాన్య రంగాలను గుర్తించారు. ఫార్మా, కన్స్ట్రక్షన్, బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్..తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులను ప్రవేశ పెడుతారు. ప్రతి కోర్సును సంబంధిత రంగంలో పేరొందిన ఒక కంపెనీ భాగస్వామ్యం ఉండేలా అనుసంధానం చేస్తారు. అందుకు సంబంధించి ప్రభుత్వం కంపెనీలతో ఎంవోయూ చేసుకుంటుంది. తొలి ఏడాది రెండు వేల మందితో ప్రారంభించి, క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారు.హైదరాబాద్ లోనే క్యాంపస్ హైదరాబాద్లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ క్యాంపస్ తోపాటు జిల్లా కేంద్రాల్లో ప్రాంతీయ ప్రాంగణాలు (శాటిలైట్ క్యాంపస్లు) ఏర్పాటు చేయాలనే చర్చ జరగింది. జిల్లా కేంద్రాల్లో శాటిలైట్ క్యాంపస్లు ఏర్పాటు చేస్తే చేరే వారి సంఖ్య తక్కువగా ఉంటుందని, అందరూ హైదరాబాద్ క్యాంపస్ లోనే చేరేందుకు పోటీ పడుతారని ముఖ్యమంత్రి అన్నారు. అందుకే హైదరాబాద్ లోనే అందరికీ శిక్షణను అందించేలా ఏర్పాట్లు చేయాలని, ఈఎస్సీతో పాటు న్యాక్ క్యాంపస్ ఉపయోగించుకోవాలని, అవసరమైన మౌలిక వసతి సదుపాయాలుండే వివిధ ప్రాంగణాలను గుర్తించాలని సూచించారు. భూదాన్ పోచంపల్లిలో ఉన్న స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ లో ఉన్న కోర్సులు, అక్కడున్న సదుపాయాలను అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు. కచ్చితంగా ఉపాధి కల్పించేలా.డిమాండ్ ఎక్కువగా ఉన్న రంగాలపైనే ఎక్కువ దృష్టి పెట్టాలని, రాష్ట్రంలో ఫార్మా కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, అటువంటి కోర్సుల్లో ఎక్కువ సీట్లు ఉండాలని చెప్పారు. ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు ఉండాలని, ఇందుకు సంబంధించి ముందుగానే వివిధ కంపెనీలతో చర్చించాలని సీఎం అధికారులను ఆదేశించారు. మిగతా యూనివర్సిటీలు అనుసరించిన విధానాలను పరిశీలించి కొత్త యూనివర్సిటీ సంస్థాగత నిర్మాణాన్ని తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పలు మార్పులు చేర్పులు చేసి ముసాయిదాను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.

# ఒక్క లక్ష రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19: ఏకకాలం లో ఒక్కలక్ష రుణమాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుమల రేవంత్ రెడ్డి రైతుల వివిధ అకౌంట్లలో లక్ష రూపాయలు లోపు ఉన్నవారికి ఏకాకాలంలో రుణమాఫీ చేయడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 5న వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ చెప్పిన విధంగా 15వ ఆగస్టు లోపు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని మాట ఇచ్చిన మరి మొదటి విడతగా లక్ష రూపాయలు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం జరిగింది.

అదేవిధంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కామారెడ్డి నియోజకవర్గంలోని రామారెడ్డి మండలం అన్నారం పట్టణ కేంద్ర అంబేద్కర్ చౌరస్తా నందు మరియు ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి సల్మాన్, మండల యూత్ నాయకులు దయానంద్, గ్రామ ఉపాధ్యక్షులు కీసర లక్ష్మణ్, గ్రామ ప్రధాన కార్యదర్శి కూడలి ఎల్లం, సీనియర్ నాయకులు గంగారెడ్డి, మైస గౌడ్, షాదుల్, చంద్రం, సాలవత్తు రవి, బాబురావు, పుణ్యమవ్వ, బూదవ్వ, కిష్టయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ప్రయాణికుల ఆందోళన

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళనకు దిగారు.

మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా బెంగళూరు, ఢిల్లీ, చెన్నై, గోవా, వైజాగ్, లక్నో, కలకత్తా, చెన్నై, ముంబై, కొచ్చిన్ వెళ్ళవలసిన ఇండిగో విమాన సర్వీసులు రద్దుఅయ్యాయి.

దాంతో ఐదు గంటల నుంచి పడిగాపులు కాస్తున్న ప్రయాణికులు ఇండిగో టికెట్ కౌంటర్ దగ్గర ఆందోళనకు దిగారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు ఎందుకు

**– హామీల హామలులో కాంగ్రెస్ విఫలం**

**– మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 19: ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణ మాఫీ కాకముందే, కాంగ్రెస్ నాయకులు ఎందుకోసం సంబరాలు చేసుకుంటున్నారని చేర్యాల మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. శుక్రవారం రోజున స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, కొర్రీలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, కల్యాణ లక్ష్మి పథకం కింద అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పి ఎగ్గొట్టినందుకా, లేక వృద్ధాప్య పెన్షన్ 4000 చెల్లిస్తామని చెప్పి, ఇవ్వనందుకా ఏం సాధించారని ఈ సంబరాలంటూ సెటైర్ వేశారు. రైతు భరోసా కింద కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు చెల్లిస్తామని, ఆటోవాలలకు 12 వేల రూపాయల సాయం చేస్తామని చెప్పి ఇంతవరకు మాట నిలబెట్టుకోలేకపోయారని అధికార పార్టీ నాయకుల పై మండిపడ్డారు. 40 లక్షల మందికిపైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ చేసిన రుణమాఫీతో పోలిస్తే పావువంతు రైతులకే అర్హత కల్పించారని రాజీవ్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం రూ.2లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేయాలని, అర్హులైన రైతులందరికీ వారి ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన రైతులు.

**– ఎన్నికల ముందు ఇచ్చిన 6 పథకాల అమలు చేసిన ప్రభుత్వం.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా , ప్రధాన ప్రతినిధి జులై 19: రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పేదలకు పెన్నిధిగా నిలిచిందని మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన మద్దూరి లింగం, రాణి అనే రైతులు శుక్రవారం రైతు రుణమాఫీ విషయంలోమాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆయన ముందున్నారు. రైతు రుణమాఫీ మొదటిసారి లక్ష రూపాయలు, రెండవసారి మరో లక్ష రూపాయలు ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు చారన కోడి, బారాడ మసాలా ఇదిగో మీరు తినండి అనే విధంగా చేశారని రైతులు పెద్దవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాగానే ఆరు హామీలను తప్పకుండా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒకేసారి రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఆయన బాటలోనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను ఏకకాలంలో మాఫీ చేయడం జరిగింది. ఇది ఎంతో హర్షించదగ్గ విషయమని రైతులందరూ కొనియాడుతున్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలోనే ఎవరూ లేరని ఆయన కొనియాడారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రజల కోసం ఎంతో కష్టపడి పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతుల పట్ల ఆయన ఎనలేని కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# అలుగు వాగులో కొట్టుకుపోయిన బొలెరో ట్రాలీ



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 19: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగపురి-మల్లారం గ్రామాల మధ్య అలుగు వాగులో రాత్రి బొలెరో ట్రాలీ వాహనం కొట్టుకుపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ట్రాలీ డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు చేర్చారు. అయితే బొలెరో వాహనంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.కాగా నిన్న మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు గ్రామాల్లో జనజీవనం అస్తవస్తంగా మారింది. కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హార్, పలిమెల మండలాల్లోని లో లెవెల్ వంతెనలు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహాముత్తారం మండలంలోని పెగడపల్లి-కేశవపూర్ గ్రామాల మధ్య పెద్దవాగు లో లెవల్ వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాటారం- మేడారం రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో పత్తి, వరి నార్లు నీట మునిగిపోవడంతో వందలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరింది.

దీంతో నివాసితులు ఇబ్బందులకు గురయ్యారు.కాగా భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నేపథ్యంలో ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

# నిరుద్యోగ నిర్మూలన కై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

**రూ.22 కోట్లతో టవర్ 600 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణాలకు ప్రతిపాదనలు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల ధర్ బాబు ఎంపీ డాక్టర్ మల్లు రవి గారు**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: మొదటి నుంచి విద్యాపర్తిగా ఎంతో ప్రాశస్త్యం కలిగిన వనపర్తి నియోజకవర్గం నేడు నిరుద్యోగుల పాలిట వర ప్రధాయినిగా మారుతుందని చెప్పవచ్చు ఉన్నత చదువులను అభ్యసించి ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులను, నిరుద్యోగలను దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో రూ. 22 కోట్లతో %ు% టవర్ నిర్మాణానికి, బిలిశ్రీరంగాపురం మండలం కంబల్లాపురం, తాటిపాముల గ్రామ శివారులలో 600 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణాలకు సంబంధిత శాఖ మంత్రి గారైన దుద్దిల్ల శ్రీధర్ బాబు కి,. ఎంపీ డాక్టర్ మల్లురవి కి ప్రతిపాదనలు అందించారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించిన వారు వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే నిర్మాణాలను వేగవంతంగా మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధిలో రాష్ట్రస్థాయిలోనే ముందు వరసలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు

# నేడు అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు మెగా కార్డియాక్ క్యాంప్.

**– సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 19): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నేడు శనివారం కేర్ ఆస్పత్రి బృందం చే మెగా కార్డియాలజీ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బీపీ, షుగర్, ఈ సి టుడే వైటల్ చెక్ అప్ సేవలు అందుబాటులో ఉంటాయని, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, కార్డియాలజీ, సమస్యలు ఉన్న నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# నిజాంపేట మండల కేంద్రంలో అదుపుతప్పిన లారీ.

**– డ్రైవర్ నిర్లక్ష్యంతో టిప్పర్ రోడ్డు పక్కకు దూసుకెళ్లిన లారీ.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా , ప్రధాన ప్రతినిధి జూలై 19: మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రం లో రోడ్డు పనులు చేస్తున్న వారికి రాళ్ల చిప్స్ అందిస్తున్న లారీ లోడుతో బస్టాండ్ వద్ద అదుపుతప్పి రోడ్డు కింది వైపు దూసుకొచ్చింది.దీంతో ఎవరికి గాయాలు కాలేదు.కానీ డ్రైవర్ కాలు విరిగినట్టు ఆయన నడకబట్టి తెలుస్తుంది వెంటనే కాంట్రాక్టర్ వాహనంలో డ్రైవర్ను వేసుకొని దావఖానకు తరలించారు.

# జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశం



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 19: ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాణనష్టం కలగొద్దు. హైదరాబాద్ నుంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధం రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ శాంతి కుమారి సూచించారు. పెద్ద వాగు వరద పరిస్థితిపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల గేట్లు ఎత్తడంతో దిగువ భాగంలోని గ్రామాల రైతులు వరద నీటిలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీ, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో పునరావాస చర్యలపై చర్చించారు.

# చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కామెడీ జీవన్ రెడ్డి నియామకం .



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జులై(19): మద్దూరు మండలం సలఖాపురం గ్రామానికి చెందిన కామెడీ జీవన్ రెడ్డి శుక్రవారం రోజున చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి తోడ్పాతనని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.నాకు ఈ అవకాశం కల్పించిన జనగామ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మవారికి మొక్కును తీర్చుకున్న కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19: బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి కుటుంబ సభ్యులతో మొక్కు తీర్చుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది అలాగే ఆషాడ మాసం పురస్కరించుకొని రాబోయే రోజుల్లో కామారెడ్డి పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు కురువాలని కుటుంబ సభ్యులతో బల్కంపేట అమ్మవారిని దర్శనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# కల్యాణ లక్ష్మీ,చెక్కుల పంపిణి చేసిన -ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా. పెబ్బేరు: మండల పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి గారు ఎంపీడీవో కార్యాలయం లబ్ధిదారులకు అందచేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గలా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లా వేళల తోడుగా ఉంటుందని కడు బీదలకు లబ్ధి చేకూర్చేలా కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల డిమాండ్ పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే కు వినతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 19): గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశా వర్కర్ల డిమాండ్ చేస్తూ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇంటి వద్దకు ఆశా వర్కర్లు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత నాయకురాలు సైదమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం గత ప్రభుత్వము 15 రోజుల సమ్మె హామీలు ఆశా వర్కర్ల 15 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్ కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,8 స్థానిక ఎమ్మెల్యే కి ఆశా వర్కర్లు వినతిపత్రంఅందజేశామన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను 18,000 ఫిక్స్ వేతనం గా నిర్ణయించాలని. ఆశాలకు గత గత 20 ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్వీసు నిర్వహిస్తున్న వారికి పరీక్ష పేరుతో తొలగించాలని, నిబంధనను ఎత్తివేయాలని వారు కోరారు. గతంలో ఇచ్చినట్టుగానే ఆశా వర్కర్ల వేతనాలు ప్రతినెల ఐదో తారీకు లోపు వారి అకౌంట్లో జమ చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని,ఇస్తున్న పారితోషికంలో సగం పెన్షన్ రూపంలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులతో వేతనం కూడిన ప్రభుత్వం ఇవ్వాలని, ఆరు నెలలతో కూడిన మెడికల్ సెలవులు కూడా ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కారం చేయకపోతే చలో హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. శివ లీల మణెమ్మ,లక్ష్మి, నిర్మల, కల్పన, సుజాత, అలివేల,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరళ మృతి.

**– తీవ్ర సంతాపం ప్రకటించిన పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు.**

**– ప్రిన్సిపల్ సరళాదేవి కథ కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ తో బాధపడుతూ శుక్రవారం మృతి.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా , ప్రధాన ప్రతినిధి జులై 19: మెదక్ జిల్లా రామాయంపేట సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల )విద్యాలయం ప్రిన్సిపాల్ సరళ దేవి శుక్రవారం ఉదయం 5 గంటల సమయం లో హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో తుది శ్వాస విడిశారు. ఈమె గత కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉంది. అనారోగ్య కారణంగా సెలవులు తీసుకొని హాస్పిటల్ లో చికిత్స పొంది చనిపోయారు. ప్రిన్సిపల్ సరళ దేవి కి ఒక తమ్ముడు, మరదలు,అల్లుడు ఉన్నారు. సరళ దేవి స్వగ్రామం ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి దగ్గర సత్తెనపల్లి గ్రామం.నివాసి గత 5 సంవత్సరంల నుండి ఇక్కడే ఉద్యోగం చేస్తూన్నారు.

పేరెంట్స్ కమిటి చైర్మన్ గావు సురేందర్ తెలిపారు.

# రైతు ఆత్మగౌరవం కోసం రుణమాఫీ

**– బీఆర్ఎస్ హామీలిచ్చి పనులు మరిచింది..**

**– పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**– కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు వంగ జయరెడ్డి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 19: రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు వంగ జయరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నా రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందని తెలిపారు. 7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. రంగల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని వంగ జయరెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపకుండా అన్ని కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని లక్ష రూపాయల్లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ అవుతుందని ఆమె చెప్పారు.

# పూర్వ విద్యార్థులు స్పందించాలి

**– వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి**

**– పెబ్బేరు బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిబి**

**– తనవంతుగా రూ.2లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన వనపర్తి ఎంఎల్ఏ**

**– రూ.లక్ష విరాలన్ని ప్రకటించిన పూర్వ విద్యార్థి వల్లపు రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: పెబ్బేరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నతంగా స్థిరపడిన ప్రతి పూర్వ విద్యార్థి స్పందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలించారు శిథిలావస్థకు చేరిన పాఠశాలను పటిష్టపరిచేందుకు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అదనపు గదుల నిర్మాణాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామలమ్మ, నాయకులు రంజిత్ కుమార్, వల్లపు రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఈగలే కదా అని లైట్ తీసుకోవద్దు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 19: దోమ మండలంలో కోడిపారాల వల్ల ఈగల వల్ల రోగిష్టులు వర్షాకాలంలో దోమల ఇంట్లోకి ఈగల డెంగీ మలేరియా వచ్చే అవకాశాలు ఉన్నాయి ఇప్పటికైనా కొద్దిగా దృష్టి పెట్టగలరని వస్తుంటాయి వాటి శరీరం వ్యాధులను కలిగించే క్రిములకు నిలయమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు ఈగలు వాలిన ఆహారం తింటే టైఫాయిడ్ కలరా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు ఈగ వేసే ప్రతి అడుగు బ్యాక్టీరియాను మనుషుల్లోకి బదిలీ చేయగలరని పరిశోధనలో తేలింది ఈగలు రాకుండా పరిశుభ్రత పాటించడంతో కోళ్ల ఫారాల పైన కూడా తగిన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ ని ఆశిస్తున్నాం పాటు ఇతర జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం...

## మాచారెడ్డి మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్న రైతు రుణమాఫీ సంబరాలు...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 19: కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్న రైతు రుణమాఫీ సంబరాలు మాచారెడ్డి గ్రామం నుండి గజ్యానాయక్ తాండ రైతు వేదిక వరకు వేలాది మంది రైతులతో ర్యాలీగా బయలుదేరి సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్...

## శాకాంబరి అవతారంలో వాసవీ మాత దర్శనం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,19 : ఆషాడ మాసం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో శుక్రవారం అమ్మ వారు శాకాంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు వివిధ రకాల కూరగాయలతో అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం మహిళ సంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహిక గోరింటాకు ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్, నీలి సంతోష్, బుడికే శ్రీకాంత్, కముటాల భాస్కర్, కోటగిరి శైలజ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.

- శివాయ పల్లి గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా పాలాభిషేకం.



తెలంగాణ కెరటం. ఉమ్మడి మెదక్ జిల్లా . ప్రధాన ప్రతినిధి జూలై 19: మెదక్ జిల్లా రామాయంపేట మండలం శివయిపల్లి గ్రామంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా మా గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీకి మైనంపల్లి రోహిత్ రావుకి రుణపడి ఉంటాము.

ఈ కార్యక్రమంలో రాజు, లక్ష్మాన్, కార్తీక్, కరుణాకర్, రవి, గోపాల్, బాపు, నర్సిములు,రాములు,శ్రీనివాస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- రెండు లక్షల రుణమాఫీతో సుసాధ్యం.
- ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ రుణమాఫీ సరికొత్త చరిత్ర.
- దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 19): కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని రైతులకు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని,ఈ నెల చివరికి 1,50,000 రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని, ఆగస్టు లోగా 2 లక్షలు పూర్తిగా రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు రైతును రాజు చేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా రైతులు ఆనందంలో మునిగిపోయారని అన్నారు. రైతు రుణమాఫీ అమలు సందర్భంగా శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో నియోజకవర్గంలోని రైతులతో పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుండి లింగాల నడు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ఎడ్ల బండి ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట పట్టణంలోనిరాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసినందుకు రైతుల ప్రజల పక్షాన గౌరవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొనడం జరిగిందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో రైతుల పక్షాన ఉన్న తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబం మాటకు కట్టుబడి ఉంటుందని రుజువు చేసుకున్నారని అన్నారు. రైతు బతుకుకు కొత్త మోతాం ఇస్తూ రైతు భరోసాతో అండగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందన్నారు. రుణమాఫీతో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నీరాజనాలు పలుకుతూ వారి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్నారని, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు సోదరులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బెల్టు తీసేది ఎవరు..?

- గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు.
- ఒక గ్రామంలో ఒకటి నుంచి మూడు వరకు బెల్టు దుకాణాలు వెలిశాయి.
- ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని ప్రజల ఆరోపణ.
- గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వాహనతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆరోపణ.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా , ప్రధాన ప్రతినిధి జులై 19: మెదక్ జిల్లా రామాయంపేట సర్కిల్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. దీంతో ఉదయం ఏడు గంటల నుండి మద్యం షాపులు తెరచి ముమ్మరంగా అమ్ముతున్నారు. దీంతో ప్రజలు చిన్నవినం కావడంతోపాటు కుటుంబాలు ఆర్థికంగా అస్తవ్యస్తమవుతున్నాయి. కూలి నాలి చేసుకున్న పేదవాడు ఉద్దంతా కష్టపడి వచ్చిన 300కు 250 రూపాయలు మధ్యానికి పోను, ఇత్తులకు మరో 20 రూపాయలు ఇక మిగిలేది 30 రూపాయలు మాత్రమే. దీంతో కుటుంబాలు గడవక అనేకమంది రోడ్డున పడిన దాఖలాలు ఉన్నాయి. దీనివల్ల కుటుంబాలు చిన్నబిన్నం కావడం జరుగుతుంది. యువత,10 గంటల వరకు మద్యం సేవించి ఉగ్రూతావుతున్నారు. మద్యం తాగి బైకుల పైన అతివేగంగా వెళ్లి గత మూడు నెలలుగా సుమారు 15 మంది వరకు మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలలో మద్యం తాగి గ్రామాల్లో వెళ్తూ మహిళలు వారి ఇంటి ముందర కూర్చొని ఉంటే వారికి సైగలు చేస్తున్నట్లు కొన్ని గ్రామాల మహిళలు ఆరోపించారు. ఈ విషయంలో కొంతమంది పోకిరిలను మహిళలు ఈపు ఇత్తడి చేసిన విషయం కూడా ఉంది. ఈ విషయాలు ఎక్సైజ్ అధికారులకు తెలిసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామాల మహిళలు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారి ఊరుకు,మూడు బెల్ట్ షాపులు ఉంటే ప్రభుత్వానికి ఎంతో లాభ వస్తుందని ఆమె అనడం చర్చనీయాంశంగా మారింది. వెంటనే ఎక్సైజ్ అధికారులు పట్టించుకోని గ్రామాల్లో బెల్ట్ షాపుల ను నియంత్రించాలని ప్రజలు మహిళలు కోరుతున్నారు. ఈ విషయంలో ఎక్సైజ్ అధికారులను వివరణ కోసం వెళ్లగా గ్రామాలలో కి వెళ్లినట్లు తెలిపారు.

# రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు



దుబ్బాక:జూలై 19,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పెద్ద పండగ వాతావరణం లో రైతులు జరుపుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో మే ఆరో తారీకు 2022లో శ్రీ రాహుల్ గాంధీ తెలంగాణ రైతాంగానికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని అలాగే తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రణంగంలో సోనియా గాంధీ ఆరు గ్యారంటీలో భాగంగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకారము తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏడు నెలల కాలంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కేంద్రంలోని మన్మోహన్ సింగ్ సర్కారుకు దక్కిందని నేడు తిరిగి భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ చరిత్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, కేబినెట్ కు మరియు కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తానని 2014లో వాగ్దానం చేసి నాలుగు విడతలుగా 12000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అలాగే 2018లో మళ్లీ రుణమాఫీ చేస్తానని ఎలక్షన్ వస్తుందని 2023లో రుణమాఫీ గురించి 9000 కోట్లు మాఫీ చేసి కొంతమంది రైతులకే వర్తింపజేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తోటి ఏర్పడితే రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ చేసిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయల్లో అప్పుల ఊబిలో నెట్టిన కాంగ్రెస్ పార్టీ ఏడు నెలల లోపు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ క్యాబినెట్ కు దక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచులు పోతారం అనసూయ ప్రతాప్, మాజీ సర్పంచ్ మధు, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు చాట్లపల్లి బాల గౌడ్, కోనపురం బాలు యాదవ్, మండల నరసింహులు, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమట మల్లేశం, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, కోరంద రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, కడవెరుగు రమేష్, షేర్ పల్లి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మక్తల్ సిఐ. చంద్ర శేఖర్



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: భారీ వర్షాల కురుస్తున్న దృష్ట్యా మక్తల్ సర్కిల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు అని సిఐ చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఈ సందర్భంగా లిసిఐ చంద్ర శేఖర్ లి మాట్లాడుతూ... ప్రజలు మక్తల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరు. ముఖ్యంగా కృష్ణ నది పరివాహక ప్రాంత ప్రజలు చేపల వేటకు వెళ్ళరాదని, పుట్టిల ద్వారా ప్రయాణం చేయరాదని, నదిలోకి సెల్ఫీ ఫోటోలకు, ఈత కొట్టడానికి వెళ్ళరాదని తల్లిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించాలని సిఐ తెలిపారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదు. మక్తల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకొరకు పోలీసులకు ఎల్లప్పుడూ ప్రజలు సహకరించాలని కోరారు.

## బీర్కూర్ ఎంపీడీవోకు విజ్ఞాపన పత్రం అందజేసిన బిజెపి నాయకులు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి: కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీర్కూరు ఎంపీడీవో భారతి కి శుక్రవారం నాడు మండలంలో నెలకొన్న సమస్యల గురించి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల గా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో మురికి కాలువలు శుభ్రం గా లేకపోవడం వల్ల, అలాగే బహిరంగ ప్రాంతాల్లో నీళ్లు నిలవ ఉ ఒడడం, చెత్త ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంది తా ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు డెంగ్యూ, మలేరియా అలాంటి వ్యాది ల బారిన పడుతున్నారని దోమల నివారణకు చర్యలు కోసం మండల అన్ని గ్రామాల ప్రజల ఆరోగ్య దృష్ట్యా మండలం లో అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో మురికి కాలువల్లో నీళ్లు నిలువకుండా మురికి కాలువలు శుభ్రం చేసి చెత్త తీసివేసి దోమల నివారణకు దోమల మందు పిచికారి చేసి, బ్లీచింగ్ పౌడర్ వేయాలి అని ఎంపిడిఓ గారినీ కోరడ%శీ% జరిగింది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల. సాయి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి లు, బొంతలా శ్రీనివాస్, మల్లెల యోగేష్, బిజెపి సీనియర్ నాయకులు, లింగపురం రవి, బీర్ గోండ, హన్మా%శీ%డ్లు, బస్వరాజ్, శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## పిట్లం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 19: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కాశిరెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ భాస్కర్ రెడ్డి 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి ఆపరేషన్ నిమిత్తం బోధన్ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం లయన్స్ క్లబ్ కార్యదర్శి-వేణుగోపాల్, జోన్ చైర్మన్ ఎస్ వి . కిషన్, సభ్యులు బెజగం శేఖర్, ,డాక్టర్.అశోక్ ,డాక్టర్ సమద్, పుట్నాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## జుక్కల్ లో సెంట్రల్ లైటింగ్ కొరకు భూమి పూజ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం ప్రతినిధి పిట్లం: కామారెడ్డి జిల్లా జూకల్ మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎస్డిఎఫ్ నిధులతో సెంట్రల్ లైటింగ్ కొరకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామం మండలం అభివృద్ధి చెందుతుందని అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షపాతిని అని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో నూతన టీ స్టాల్ ను ప్రారంభించి నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన దాసరి దొడ్డి రైతులు.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. మక్తల్ మండల పరిధిలోని దాసదొడ్డి గ్రామంలో సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు రైతులు మాట్లాడుతూ దేశంలోనే ఒకేసారి ఒకే దశలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అలాంటి ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే ముఖ్యంగా ప్రజల కొరకు అహర్నిశల కృషి చేస్తూ ప్రజల బాగోవు కొరకు నిత్యం ప్రజల్లో ఉంటున్న గొప్ప వ్యక్తి మాకు ఎమ్మెల్యేగా రావడం చాలా సంతోషంగా ఉందని అలాంటి వారి ఆధ్వర్యంలోమా గ్రామం కూడా బాగుపడే విధంగా ఎమ్మెల్యే పాటుపడాలనివారు విజ్ఞప్తి చేశారు. మక్తల్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున సంబరాలను రైతులు చేసుకుంటున్నారు మరి ముఖ్యంగా గ్రామాలలో కూలీ కులాలలో ట్రాక్టర్లలో ఎద్దుల బండ్లలో ఎద్దులకు కాంగ్రెస్ జెండాలను కట్టి రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి వాకిటి శ్రీహరి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలను జరుపుకుంటున్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. మడుగు రాఘవేంద్రప్ప. సిపిఐ రాష్ట్ర నాయకుడు కొండయ్య .కటికల గోపురప్ప. నర్సప్పల శ్రీనివాస్ . నర్సింలు ఆంజనేయులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు ఫిక్స్ డు వేతనం రూ.18,000/-లు ఇవ్వాలి

**- ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్ విధానం రద్దు చేయాలి**

**- దుబ్బాకలో ఎమ్మెల్యే పిఏ కు వినతిపత్రం ఇస్తున్న ఆశ వర్కర్లు**

దుబ్బాక:జూలై19,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేసి పిఏ జనార్దన్ కి ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆశ వర్కర్స్ యునియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.భాస్కర్ మట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ ఢ్ వేతనం రూ.18,000/-లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతంలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని,ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు. హామీలు నేటికీ అమలు కావడం లేదని విమర్శించారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలు అన్ని అంశాలు అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఆశా వర్కర్ల సమస్యలపైన నివేదికను అందజేస్తామని హామీఇంచారని తెలిపారు.వీటితోపాటు పెండింగ్ పిఆర్సి ఎరియర్స్, కరోనా రిస్క్ అలవెన్స్ ఇచ్చే విధంగా చూస్తామని, సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని, ఇతర పెండింగ్ బిల్లులు కూడా చెల్లిస్తామని హామీనిచ్చారని, వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీనిచ్చిందని వాటినీ ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదన్నారు. అప్పటి కమీషనర్ స్పందిస్తూ రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిజిస్టర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని పై అంశాల్లో ఒక్క సమ్మెకాలం వేతనాలు మాత్రమే ప్రభత్వం చెల్లించి.ఇతర సమస్యలు నేటికీ పరిష్కారం చేయలేదని మండిపడ్డారు. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ఇప్పటివరకు అనేకసార్లు ఆరోగ్య శాఖామంత్రి, ఆరోగ్య శాఖ రాష్ట్ర అధికారులకు అనేక విజ్ఞప్తులు తెలియజేశామని,అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆషాల సమస్యలు పరిష్కారం చేయకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లెని ఎడల ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పై సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్,ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి,శారద,సంతోష, చేంద్రకళ, బాబాయ్, స్వరూప, భారతీ,లత, వసుందర, శోభ, మణెమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ మాట - అంగన్వాడి బాట

**- అంగన్వాడిలో మొక్కలు నాటిన అంగన్వాడి టీచర్ ఏ రాజమణి**

**- విజయవంతంగా నాలుగోవ రోజు స్వచ్ఛ పరిశుభ్రత పై అవగాహన**

తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జులై 19: ధర్మసాగర్ మండల కేంద్రంలోని కాశగూడెం గ్రామంలో అంగన్వాడీ టీచర్ ఏ రాజమణి ఆధ్వర్యంలో అమ్మ మాట - అంగన్వాడి బాట నాలుగవ రోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటిన అంగన్వాడీ టీచర్ ఏ రాజమణి అంగన్వాడి కేంద్రాన్ని చుట్టుపక్కల పరిసరాలను వంటగదిలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం సమ్మయ్య స్కూల్ టీచర్స్ కుమారస్వామి, సదానందం అంగన్వాడి టీచర్ ఏ రాజమణి అంగన్వాడి ఆయా అమీనాభి యూత్ అధ్యక్షుడు ఉస్మాన్ ఆలీ స్కూల్ పిల్లలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న సీఐ.ఎల్ శ్రీను

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 19: ఓ వ్యక్తి రోడ్డుపై పడిపోవడంతో సర్కిల్ సీఐ.ఎల్ శ్రీను తన వాహనంలో చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సకాలంలో ప్రాణాలను నిలబెట్టిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. చేర్యాల పట్టణంలోని స్థానిక రైతు బజారు వద్ద కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన బొంగు తిరుపతి రెడ్డి అనే వ్యక్తికి మూర్చతో రోడ్డుపై పడిపోయాడు. వీధి నిర్వాణలో అటుగావెళ్తున్న సిఐ. ఎల్ శ్రీను ఆ వ్యక్తి పరిస్థితిని గమనించి హుటాహుటిన తన వాహనంలో ఎక్కించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యులు తిరుపతి రెడ్డికి మెరుగైన వైద్యం అందించారు. ప్రాణాపాయం నుంచి కాపాడారు. దీంతో తన ప్రాణాలను రక్షించినందుకు సీఐ శ్రీను కు తిరుపతి రెడ్డి చేతులెత్తి దీవించాడు. కాగా ఈ సంఘటనపై పలువురు ప్రజలు సీఐ శ్రీనును అభినందించారు.




# ఎల్లారెడ్డి కస్తూర్బా బాలికల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19: శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, తరగతి గదులలో మరమత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సాంకేతిక విద్యను అధ్యాపకులు బోధిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ పాఠాలు తమకు బోధిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని కోరారు. పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత విద్యార్థినులపై ఉందని తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై గుంతల్లో మురుగునీరు నిలవకుండా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిని ఆదేశించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు ట్యాంక్ బండ్ నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను సత్వరమే పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో ఉన్న మందులు, సిబ్బంది వివరాలను పర్యవేక్షణ అధికారి రవీంద్ర మోహన్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అటవీ, నీటిపారుదల, మున్సిపల్, విద్యుత్తు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత్స్య కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే

**- సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: పెబ్బేరు మండల కేంద్రంలో గల మత్స్య కళాశాలను శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించారు కళాశాల అధ్యాపకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య డంపింగ్ యార్డ్, విద్యార్థులకు రాకపోకలకు సంబంధించి బస్ స్టాప్, కళాశాలకు రహదారి, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించాలని అధ్యాపకులు ఎమ్మెల్యే ని కోరారు అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కళాశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కు సంబంధించిన ప్రతిపాదనలను తయారుచేసి ఇవ్వాలని సూచించారు విద్యార్థులకు ఉద్యోగం కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మత్స్య కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు సైతం ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన వారికి సూచించారు అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన చేపలు పెంపకం పాండ్స్ ను ఆయన సందర్శించి చేపల పెంపకం వివరాలు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, వెంకటేష్,రాజశేఖర్, వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రైతుల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

**- మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19: బీబీపేట్ మండలంలోని మాందాపుర్ గ్రామంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజున అంబేడ్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ సభలో యువనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పేరిట రుణమాఫీ హామీ ఇచ్చారని రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ప్రకటించిన హామీ అమలు వల్ల రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుందనీ పేర్కొన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ వల్లే రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మండలములో 1లక్ష రూపాయాల వరకు వున్న 1689 రైతులకు రుణమాఫి డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. వైఎస్సార్ హయాంలో విద్యుత్ శాఖ మంత్రిగా షబ్బీర్ అలీ రైతుల సంక్షేమం కోసం గ్రామ గ్రామాన సబ్ స్టేషన్లు మంజూరు చేసి లో ఓల్టేజ్ సమస్య తీర్చిన ఘనత షబ్బీర్ అలీ కే దక్కుతుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో విజయ డైరీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెద్ద రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రంగు శ్రీనివాస్, రాజు రెడ్డి,దయానంద్ గౌడ్, భాస్కర్,స్వామీ,ప్రేమ్ చారి, శ్రీనివాస్, ఎల్లం, లింగం, సిద్దరాములు,మాణిక్యం, ఎర్ర రాములు,నర్సింహరెడ్డి, చంద్రారెడ్డి,బాల్ రాజయ్య, విజయ్, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేసిన ముస్లిం నాయకులు.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట పట్టణంలోని తకీ బాబా దర్గా దగ్గర ఉన్న ముస్లిం స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం 20 ఎకరాల్లో కొత్త స్మశాన వాటిక ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని, అదేవిధంగా పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలు వివాహాలు చేసుకోవడానికి నిర్మాణం చేపట్టాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి ని కలసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్నస్మశాన వాటికకు ప్రహరీ గోడ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ స్మశాన వాటికను అపవిత్రం చేస్తున్నారని, అదేవిధంగా ప్రస్తుతమున్న స్మశాన వాటికలో ఖననం చేయడానికి స్థలం సరిపోవడం లేదని కొత్తగా మరోచోట ముస్లింలకు స్మశాన వాటిక ఏర్పాటు చేస్తూ 20ఎకరాల స్థలం కేటాయించాని ఎమ్మెల్యే ను కోరారు.నిరుపేద ముస్లిం ల పెళ్లిళ్లు చేసుకొనుటకు ఇది వరకు పట్టణంలోని బీసీ కాలనీ పక్కన షాదీఖానా నిర్మించారని, ప్రస్తుతం అది శిథిలావస్థలో ఉన్న దాన్ని వాటి స్థానంలో, ఆధునిక హక్కులతో కొత్త షాదీఖానా నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు.

**మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందచేత :**

తాకిబాబా దర్గా దగ్గర ఉన్న స్మశాన వాటికలో విద్యుత్ స్తంభాలకు లైట్లు అమర్చాలని మున్సిపల్ కమిషనర్ సునీతకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు వినతి పత్రం అందజేశారు. పరిశీలించి అవసరమైన చోట్ల విద్యుత్ లైట్లు అమర్చే విధంగా చర్యలు తీసుకుంటమని కమిషనర్ హామీ ఇచ్చినట్లు మైనార్టీ నాయకులు తెలిపారు.వినతి పత్రం అందించిన వారిలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు మహిమూద్ ఖురేషి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ ఎండి సలీం, యూసఫ్ తాజ్, అజీమ్,హసనుద్దీన్ మునవర్, మైనొద్దీన్, మూర్తుజా చాంద్,మక్బూల్,సాధాతుల్లా, తాజుద్దీన్, షో యిబ్, అద్నాన్ తదితరులు ఉన్నారు.

# అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమం





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19: అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కట్టకింది తండా అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. పిల్లలకు అక్షరాలు, అంకెలు, ఆటపాటలతో కూడిన విద్యను బోధించాలని సూచించారు. ఐదేళ్లు పూర్తయిన పిల్లలకు ప్రీస్కూల్ ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలో మరమత్తుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. గణితం, ఆంగ్లంలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో వారిని అభినందించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కట్టకింది తండాలో సురాయి చెరువు గతంలో 86 ఎకరాల శిఖం భూమి ఉండగా ప్రస్తుతం 40 ఎకరాలు మాత్రమే ఉందని 46 ఎకరాలు కబ్జాకు గురైందని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. శిఖం భూమిని సర్వే చేసి హద్దులు పాతాలని వేడుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తక్షణమే చెరువు భూమిని సర్వే చేసి శిఖం భూమి అక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్ ను ఆదేశించారు. శిఖం భూమి సర్వే పూర్తి చేసి హద్దులు పాతాలని సూచించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. విద్యార్థులతో మొక్కలు నాటించారు. మొక్కలు నాటడం వల్ల భావితరాలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా శిశు, మహిళా, వయో వృద్దుల సంక్షేమ శాఖ అధికారి బావయ్య, ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి సహస్రకు

**- కాంగ్రెస్ నేత వోడితల ప్రణవ్ చేయూత**

**- హుజురాబాద్ నియోజకవర్గం జూలై 19 తెలంగాణ కిరీటం ప్రతినిధి హుజరాబాద్ పట్టణం హుజరాబాద్ పట్టణం**

**- సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు,**

**- చిన్నారికి నిమ్స్ లో సహస్రకు పూర్తయిన చికిత్స**

**- ప్రస్తుతం ఆరోగ్యంగా సహస్ర**

**- ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**

**- మా పాప మరో పునర్జన్మ ఇచ్చిన వొడితల ప్రణవ్ గారికి రుణపడి ఉంటాం అంటున కుటుంబం.**

వావిలాల గ్రామానికి చెందిన మేడిపల్లి శ్రీనివాస్ స్వప్నలకు నాలుగేళ్ల కుమార్తె సహస్ర ఉంది. సహస్ర కు మెదడుకు సంబంధించి "థర్డ్ వెంట్రుకల్ సిస్టమ్" అనే వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తల్లిదండ్రులు తిరిగారు. చికిత్స కోసం రూ.2.50 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. కానీ అన్ని డబ్బులు చెల్లించలేని పరిస్థితిలో.. ఈ విషయాన్ని పలువురు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా.. వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వంతో చర్చించి రూ. 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయలను సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ ఓ సి మంజూరు చేయించారు. నెల రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ లో సహస్రకు చికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. పేదరికంలో ఉన్న తన చిన్నారి చికిత్సకు అండగా నిలిచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ వో సి ఇప్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుకు చిన్నారి సహస్ర తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



# అశోక్ నగర్ కాలనీలో సామూహిక గోరింటాకు పండుగ.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి నారాయణపేట జిల్లా కేంద్రంలోమహిళసామూహిక గోరింటాకు పండగ పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో మహిళలు చేతులకు గోరింటాకు అంటించుకుని ఆనందం వ్యక్తం చేశారు ఆషాడమాసం సందర్భంగా మహిళలు ఈ కార్యక్రమాలను నిర్వహించుకుంటారు దాంట్లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకోవడం వలన ఎన్నో ఆరోగ్యపరమైన లాభాలు ఉన్నాయన్నారు. శ్రీ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ బండి రాజేశ్వరి, డాక్టర్ జ్యోతి, లక్ష్మి, సరిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# సిద్ధాపూర్ గ్రామంలో నూతన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 19): రైతులకు రెండు లక్షల రుణమాఫీ మరియు రైతు సంబరాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం సిద్ధాపూర్ గ్రామంలో రైతులు ప్రజలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు రుణమాఫీ చేసి రుణ విముక్తి కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి మన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయడం జరిగిందని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా రైతులకు ఎలాంటి పథకం అమలు చేయడం లేదని దేశంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతంగా నిలిచింది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య యాదవ్, బుచ్చి రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవులు , అంతటి మల్లేష్ , రాజేష్ , అధికారులు స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్





తెలంగాణ కెరటం 19 జులై: ఎల్లారెడ్డి ప్రతినిధి ఎల్లారెడ్డి కస్తూరిబా బాలికల పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, తరగతి గదులలో మరమత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సాంకేతిక విద్యను అధ్యాపకులు బోధిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ పాఠాలు తమకు బోధిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని కోరారు. పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించవలసిన బాధ్యత విద్యార్థినులపై ఉందని తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై గుంతల్లో మురుగునీరు నిలవకుండా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరిని ఆదేశించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు ట్యాంక్ బండ్ నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను సత్వరమే పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో ఉన్న మందులు, సిబ్బంది వివరాలను పర్యవేక్షణ అధికారి రవీంద్ర మోహన్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అటవీ, నీటిపారుదల, మున్సిపల్, విద్యుత్తు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వసతులను సద్వినియోగపరుచుకొని భవిష్యత్తులో రాణించాలి

**- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 19): విద్యార్థులు ప్రభుత్వం అందించే వసతులను సద్వినియోగం చేసుకొని మంచి విద్యను నేర్చుకొని జీవితంలో రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో ఇంటర్మీడియట్ ఎంపీసీ, పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల కొరత ఏమైనా ఉన్నాయా, బోధన ప్రమాణాలు పాటిస్తున్నారా,అదేవిధంగా నెలవారి బోధనా అంశాలు సరిగా పాటిస్తున్నారా లేదా అనిఅడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాలకు కావలసిన వాటిని తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. ప్రత్యేకంగా పలువురు విద్యార్థులతోసమస్యలపరంగా ముచ్చటించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన విద్యతో ఉన్నత స్థానంలో రాణించాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. గణితం సబ్జెక్టుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, తదితర అంశాలను ప్రిన్సిపల్ సునీతతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఐదో తరగతి నుండి ఇంటర్ వరకు 570 మంది విద్యార్థులు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, వసతి గృహంలోని పలు సమస్యలను ప్రిన్సిపల్, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం డైనింగ్ హాల్ లో విద్యార్థులతోపాటు కలెక్టర్ భోజనం చేశారు.మధ్యాహ్న భోజనంలో ఆకుకూర పప్పు, గుడ్డు పులుసు, సాంబార్ శుక్రవారం మధ్యాహ్నం మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకారంగా భోజనాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా అందించే ఉదయం అల్పాహారం, సాయంత్ర సమయంలో స్నాక్స్ ఏ రకంగా అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్తో పాటు వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని సూచించారు.

విద్యార్థులు ఆడే క్రీడల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యాన్ని సాధించాలని, క్రీడల ద్వారా శారీరక ,మానసిక ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. మళ్లీ సందర్శించే నాటికి పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట బిజినపల్లి తహసిల్దార్ శ్రీరాములు, పాఠశాల ప్రిన్సిపల్ సునీత తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**– సైబర్ క్రై మ్ డీఎస్పి రత్నం...**



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: ఈరోజు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ %=%. గిరిధర్, ఐపీఎస్ ఆదేశానుసారము సైబర్ క్రైమ్ డీఎస్పి రత్నం మదనాపురం పట్టణము నందు గవర్నమెంట్ హై స్కూల్ నందు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది సైబర్ క్రైమ్ డీఎస్పి శ్రీ రత్నం మాట్లాడుతూ.... అపరిచిత వ్యక్తుల నుంచి మీ అకౌంట్ కు సంబంధించి వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మవద్దు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి వివరాలను అడిగితే చెప్పవద్దు. మీకు లాటరీ తగిలిందని మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు తెలపండి అని అంటే నమ్మవద్దు. మీ ఆధార్ కార్డు లేదా మీ క్రెడిట్ కార్డు లేదా మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ గురించి మిమ్మల్ని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంప్రదిస్తే నమ్మవద్దు. మీ పేరు పై పార్సిల్ వచ్చింది అని ఎవరైనా మిమ్మల్ని బెదిరింపులకు గురిచేసిన లేదా డబ్బులు పంపమని బెదిరించిన నమ్మవద్దు, ఎవరికి డబ్బులు పంపవద్దు. మీకు వాట్సాప్ లో వీడియో కాల్ చేసి మేము సైబర్ క్రైమ్ పోలీసులము మీరు సైబర్ క్రైమ్ చేశారు మీ పై సైబర్ కేసు నమోదు చేస్తున్నాము అంటే నమ్మవద్దు. అందరికి నమస్కారం, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో %ఙాఖ టఱశ్రీవం% పంపిస్తున్నారు. దీన్ని మనము చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే /ఫోన్ పే మరియు యూపీఐద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రెండింగ్ లో వున్న ఏపీకే.ద్వారా. ఫైల్స్.పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇన్స్టాల్ చేసి ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా **www.cybercrime.gov.in** లో రిపోర్ట్ చెయ్యండి. ఇట్టి అవగాహన కార్యక్రమంలో సైబర్ డీఎస్పీ . రత్నం మరియు మదనాపూర్ సిబ్బంది మరియు మదనాపురం గవర్నమెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మద్దిలేటి సర్, మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింద

# వనపర్తిలో మురికి కాలువ డేంజర్



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి పట్టణంలోని పాత బజారులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం పక్కన రోడ్ల విస్తరణలో భాగంగా మురికి కాలువ నిర్మాణం సగంలో ఆపివేశారని కాలనీవాసులు గుబ్బ మోహన్ శెట్టి ,చెన్నయ్య దాసు శరత్ చంద్ర సెల్ 7095027723 తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షం వస్తే ప్రమాదం ఉందని కాలువకు అటు ఇటు రక్షణ లేదని కూలడానికి సిద్ధంగా ఉందని వారు పేర్కొన్నారు. కాలువ కూలినచో మురికి నీరు జామ్ అయి రోడ్డుపైకి వచ్చే అవకాశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు . వెంటనే మున్సిపల్ కమిషనర్,చైర్మన్ స్పందించి తనిఖీ చేయాలని కాలువకు రక్షణ ఏర్పాటు చేయించాలని వారు కోరారు. ప్రమాదకరంగా కాలువ ఉండడంతో ఇక్కడ నివసించే ప్రజలకు దోమలు, ఈగల వల్ల డెంగీ, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ నిషేధిత గుట్కా పైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 19: జిల్లా ఎస్పీ శ్రీ కే. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ యం. వెంకటేశం ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావులపల్లి గ్రామంలోని శరణప్ప కిరణం షాపుపై దాడి చేసి సుమారు రూ.1,30,125/-(55,970 పౌచ్‌లు) విలువైన నిషేధిత గుట్కాను సిజ్ చేసి కొడంగల్ పోలీస్ స్టేషన్ నందు నిందితుడు చంద్రకాంతి శరణప్ప తండ్రి సాయి రెడ్డి, వృత్తి: వ్యాపారం, కొడంగల్ మండలం రావులపల్లి గ్రామం పైన కేసు నమోదు చేయడం జరిగింది

# పి హెచ్ సి సెంటర్ ని తనిఖీ చేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కంగ్టి





తెలంగాణ కెరటం:కంగ్టి నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై19 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి పట్టణంలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ ని గౌరవ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా కంగ్టి పట్టణం లో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసే సందర్భంలో శాసన సభ్యులు ఆకస్మికంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ ని తనిఖీ చేశారు తనిఖీ లో భాగంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ ని మరియు మందుల రిజిస్టర్ ని చూసారు. సిబ్బంది సమయపాలన చేయాలని తుచతప్పకుండా విధులకు హాజరు కావాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బంది కలిగే విదంగా ఏ పని చేయకూడదని రోగులను జాగ్రత్త గా చూసుకోవాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే సహించనని కఠిన చర్యలు తప్పవని అన్నారు. అలాగే పాఠశాలని ఆకస్మిక తనిఖీ చేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మండలంలో గల కస్తూర్బా పాఠశాల ని శాసన సభ్యులు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.తనిఖీలో భాగంగా విద్యార్థుల ఆహార పట్టిక మరియు వాటి అమలు గురించి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు అలాగే పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫార్మ్ లు అందయలేదని అడిగారు .ఆనతరం ఉపాధ్యాయులను సిలబస్ టైం కి పూర్తి చేస్తూ పిల్లకు అర్థం అయే విధంగా చెప్పాలని ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యక శ్రద్ధ చూపాలని అన్నారు..ఈ సంవత్సరం మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులను కోరారు .. కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు నాయకులు పరుశురాం మాజీ జడ్పీటీసీ సర్దార్ నాయక్. మాజీ ఎంపీపీ నాగన్న. కాలే రాజు. శ్రీనివాస్ రెడ్డి. భూంరెడ్డి గార్లు మరియు మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు

# సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న పల్లె గడ్డ తండా గిరిజనులు



తెలంగాణ కెరటం కొడంగల్ క్రైమ్ ప్రజా ప్రతినిధి జులై 19: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో పల్లె గడ్డ తాండ లో సీఎం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ విడతల వారీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసినందుకుగాను కృతజ్ఞతగా పల్లె గడ్డ తాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజార సేవ సంఘ్ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు మరియు మద్దూర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ నాయక్ మండల ఎస్ టీ సెల్ అధ్యక్షులు లక్ష్మన్ నాయక్ తాండ అధ్యక్షులు కిష్త్యా నాయక్, మాజీ వార్డ్ మెంబెర్స్ రాజు నాయక్, చందర్ నాయక్,జయరాం నాయక్,చంద్ర్య నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తుళచ్య నాయక్ లక్ష్మన్ నాయక్,అంజిల్య నాయక్,భోజ్య నాయక్,నార్య నాయక్,అనిల్ నాయక్, వెంకటేష్ నాయక్,కిషన్ నాయక్,రవి నాయక్ నీల్య నాయక్,తాండ రైతులు మహిళలు పాల్గొనడం జరిగింది తదితరులు పాల్గొన్నారు...

# సీఎం డిప్యూటీ సీఎం మంత్రి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమొగ్గం రాజేందర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19: కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల భూంపల్లి గ్రామంలో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగ్గం రాజేందర్ మాట్లాడుతూ మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేయడంపై ఎమ్మెల్యే మదన్ మోహన్ కు రైతులు భూంపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి కి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపట్టానికి పాలాభిషేకం చేయడం జరిగింది . అనంతరం బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్న రైతులు . రైతులందరు తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్యంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగ్గం రాజేందర్ ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పెద్దలు గ్రామస్తులు మండల నాయకులు గ్రామ తదితరులు పాల్గొన్నారు.

# దళారులతో జాగ్రత్త. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై19): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ అమలు చేస్తున్న ప్రస్తుత తరుణంలో రుణమాఫీ కానీ కొంతమంది రైతులకు మేము రుణమాఫీ చేయిస్తామని నమ్మ పలికి వారి వద్ద నుండి కొంత మంది దళారులు అందినకాడికి దోచుకుంటున్నట్లు అక్కడ అక్కడ వినికిడి. కావున రైతులు ఈ విషయం లో తగు జాగ్రత్తలు పాటించాలని ఎవరైనా మేము మీకు రుణమాఫీ చేయిస్తామని చెపితే వారి మాటలను నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందరు రైతులకు పంద్రాగస్టు లోపల రుణమాఫీ చేస్తుందని రైతులు ఇ విషయం లో ఎలాంటి అనుమానాలకు అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే మండలం లోని వ్యవసాయ శాఖ అధికారులను కానీ బ్యాంక్ అధికారులను కానీ సంప్రదించాలని ఆయన సూచించారు.

# మహిళలకు సరైన సదుపాయాలు కల్పించాలి



తెలంగాణ కెరటం, జూలై 19, మందమర్రి: మందమర్రి హెచ్. ఎం.ఎస్. కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణిలో మహిళా కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి సరైన సదుపాయాలు కల్పించడంలేదని తెలిపారు. సింగరేణిలో ఇప్పుడు మహిళా కార్మికులు 3 వేలమంది అలాగే మహిళా కాంట్రాక్టు కార్మికులు 7 వేలు మొత్తంగా సుమారు 10 వేలమంది మహిళా కార్మికులు సరైన సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని మన ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో మెలిగేలా చూడాల్సిన భాధ్యత సింగరేణి యాజమాన్యానిదే అని తెలిపారు మహిళాకార్మికులకు రెస్ట్ రూమ్స్ లేవు , టాయిలెట్స్ లేవు , వాళ్ళు బట్టలు మార్చుకోవాలన్నా రూమ్స్ లేవు ప్రధానంగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్లోనే వందమంది మహిళలు పనిచేస్తున్నారు. మన నాయకులు , అధికారులు తరచుగా అక్కడికి వెళుంటారు. వాళ్ళు నమస్తే సార్ , నమస్తే సార్ అంటూ అనుకుంట ఉన్నరువాళ్ళు వాళ్ళని కూడా చూడకుంటే ఎట్లా మహిళలను చిన్నచూపు చూస్తూ గెలిచిన సంఘాలు , యాజమాన్యం ఎవ్వరుకూడా పట్టించుకోవడంలేదు .ఆరుగురు మహిళా కార్మికులకు మహిళనే సూపర్ వైజర్ గా పెట్టాలని హెచ్ ఎం ఎస్ . డిమాండ్ చేస్తుంది మైన్లల్ల అదే జరుగుతుంది డిపార్ట్మెంట్ లల్ల అదే జరుగుతుంది. పురుషులను సూపర్ వైజర్లుగా పెడితే వాళ్ళు వేధింపులకు గురిచేస్తున్నారు, మనంచూస్తున్నాం ఇంకా వాళ్ళు చెప్పుకోవడంలేదు కానీ ఇప్పటికే మనం చూస్తున్నాం మహిళలను రకరక లుగా వేధిస్తున్నారు. పేపర్లల్లవచ్చింది చెప్పుదెబ్బలు తిన్న నాయకులు ఉన్నారు. ఇంకా మందమర్రి ఏరియాలో కూడా మైన్స్ పై జరిగిన ఆగడాలను పేపర్లలో చూసినం మహిళలను గౌరవంగా చూడాల్సిన భాధ్యత మనదే ప్రతీగనిమీద , డిపార్ట్మెంట్ మీద 10 మంది సింగరేణి మహిళా కార్మికులు , 15 మంది కాంట్రాక్టు మహిళా కార్మికులు పనిచేస్తున్న దృష్ట్యా మహిళలకు సపరేట్ రెస్ట్ రూమ్స్ , టాయిలెట్స్ , బాత్రూమ్స్, సపరేట్ క్యాంటీన్ , రెస్ట్ హాల్స్ అన్నీ కట్టివ్వాలని అలాగే ప్రతీ ఆరుగురికి ఒకమహిళా సూపర్ వైజర్లను ప్రొవైడ్ చేయాలని హెచ్ ఎం ఎస్ . డిమాండ్ చేస్తుందని హెచ్ ఎం ఎస్ . జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ అధ్యక్షులు జక్కులనారాయణ, మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జక్కినబోయిన శ్రీనివాస్ , కేంద్ర నాయకులు వెల్దిసుదర్శన్ , బోనాల శ్రీనివాస్ మరియు చొప్పరి రామస్వామి , థామస్ , ముఖేష్ , జెల్లిరాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**– ఫిట్స్ తో వచ్చిన బాలుడి మెరుగైన వైద్యానికి తక్షణమే స్పందించిన కలెక్టర్.**







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 19): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ఆవరణలో ఏర్పాటుచేసిన 30 పడకల గదులను కలెక్టర్ పరిశీలించారు.వాటి వినియోగంపై వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసి, వివరాలు తెలుసుకున్నారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడారు. ఆస్పత్రిలో వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి వైద్యం కోసం ప్రతీ రోజు ఎంత మంది వస్తున్నారు, ఇన్ పేషెంట్స్ ఎంత మంది ఉన్నారు.తదితర వివరాలను తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు సత్వర సేవలు అందించాలని సూచించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, వంద శాతం సాధారణ కాన్పులు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వ్యాధులపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, డెంగీ, మలేరియా తదితర వ్యాధులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. డెంగు వ్యాధిగ్రస్తులకు అందించే చికిత్స వివరాలను వైద్యుడుతో అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. డెంగు చికిత్సలు ఎలాంటి ప్రమాణాలు పాటిస్తారని, ఎంత మేరకు ప్లేట్లెట్లు తగ్గితే ఆసుపత్రిలో చికిత్స అందిస్తారని ఆ తర్వాత మెరుగైన వైద్యానికి ఎక్కడికి రిఫర్ చేస్తారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫార్మసీ స్టోర్‌ను పరిశీలించి వైద్య పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు.కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేస్తున్న సమయంలోనే సాంఘిక గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న పెద్దాపురం గ్రామానికి చెందిన విద్యార్థి తల్లి తన కొడుకును చూసేందుకు రెండు సంవత్సరాల మనుమడు సాహస తో కళాశాలకు వచ్చిన సందర్భంగా ఆ బాలుడికి ఆకస్మికంగా ఫిట్స్ రావడంతో ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు.అదే సమయంలో జిల్లా కలెక్టర్ అక్కడే ఆసుపత్రి తనిఖీ చేస్తూ ఆ విద్యార్థిని గమనించి వివరాలు అడగగా తన అక్క కొడుకుకు ఫిట్స్ రావడంతో ఇక్కడికి తీసుకురావడం జరిగిందని కలెక్టర్లకు తెలుపగా వెంటనే స్పందించిన కలెక్టర్ జనరల్ ఆసుపత్రిలో స్కానింగ్ నిర్వహించి వెంటనే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, అదే సమయంలో అంబులెన్స్ గంగారం వెళ్లడంతో బిజినపల్లి ఎమ్మార్వో కారులోనే నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.బాలుడి వెంట ఎమ్మార్వో ను, వైద్య సిబ్బందిని నాగర్ కర్నూల్ ఆసుపత్రికి పంపించారు.తక్షణ ఖర్చుల కోసం కలెక్టర్ 1000 రూపాయల నగదును ఆ మహిళకు అందజేశారు. పూర్తి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నాగర్ కర్నూల్ జర్నల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ కు కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ వెంట ఎమ్మార్వో శ్రీరాములు, డాక్టర్ శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ఆంజనేయులు, ఫార్మసిస్ట్ రాధా, ఏఎన్ఎం శ్వేత తదితరులు ఉన్నారు.

# నూతన ఎస్ఐ వెంకటరెడ్డి ని కలిసి అభినందనలు తెలిపిన మాజీ ఎంపిటిసి పిరప్ప



తెలంగాణ కెరటం:సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 19 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సిర్గాపూర్ మండలానికి నూతనంగా విధుల్లో చేరిన ఎస్ ఐ వెంకట్ రెడ్డిని శుక్రవారం నాడు మండల కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి పిరప్ప కాంగ్రెస్ కార్యకర్తలు. శుక్రవారం నాడు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో శాంతి భద్రతల పట్ల గట్టినిగా ఉంచాలని కోరారు

# రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం: సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై19 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలంలోని గ్రామ రైతు వేదిక లో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కార్యక్రమంలో భాగంగా గ్రామ రైతులతో కలిసి పులమొక్క ని శాసన సభ్యులు నాటారు అనంతరం గ్రామ రైతులు మరియు నాయకులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం లో అన్నదాత కి మంజి రోజులు వచ్చాయని అన్నారు.. వరంగల్ సభలో లోకసభ పక్ష నేత రాహుల్ గాంధీ రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి 6 గ్యారంటీల్లో ఒక్కటైన రుణమాఫీ ని లక్ష రూపాయల మాఫీతో మొదలు పెట్టారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు15 లోపు 2 లక్షల రుణమాఫీ ని చేసి రైతుల భారాన్ని తగ్గిస్తామని అన్నారు. కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు సీడీసీ చైర్మన్ షాదుల్ ఏడి. అగ్రికల్చర్.ఏవో.శశాంక్ మాజీ ఎంపీటీసీ పిరప్ప. మాజీ సర్పంచ్ స్వప్న.మండల పార్టీ అధ్యక్షులు మనీష్ పాటిల్. మాజీ సర్పంచులు శ్రీనివాస్.కృష్ణమూర్తి. జైరాజ్ పిఎసిఎస్ డైరెక్టర్ జ్ఞానేశ్వర్ పాటిల్.మహేశ్వర సెట్.శివాజీ పాటిల్.జర సంగారెడ్డి గార్లు యస్ సి సెల్ మండల అధ్యక్షులు కృష్ణ.కడపల్ విట్ఠల్ రెడ్డి మరియు మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు .

# జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

**– నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 19): నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బాధ్యతలను ఈనెల 4వ తేదీన స్వీకరించిన తర్వాత శుక్రవారం సాయంత్రం మొదటిసారి జడ్పీ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. జడ్పీ పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 4వ తేదీన కలెక్టర్ ప్రత్యేక అధికారి బాధ్యతలు చేపట్టారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి ఆకస్మికంగా చేరుకొని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గోపాల్ నాయక్, కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ లో జడ్పీ సీఈఓతో కలెక్టర్ సమావేశమయ్యారు.సిబ్బంది సమయపాలన పాటించాలని, జిల్లా పరిషత్ పరిధిలోని అత్యవసరమైన పనులను పెండింగ్లో పెట్టకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని పలు విభాగాలను సందర్శించి సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం గ్రౌండ్ ఫ్లోర్ లోని పలు శాఖల డివిజనల్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు.కార్యాలయం ఆవరణలో విద్యుత్ దీపాలు లేవని, త్రాగునీటి సమస్య తోపాటు, పారిశుద్ధ్య పనులు జరగటంలేదని పలువురు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యాలయ సముదాయంలోనే మెడికల్ కళాశాల విద్యార్థినిలు నివాస సముదాయంగా ఉంటున్నారని, విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో విద్యార్థినీలు భయాందోళనలకు గురవుతున్నారని కలెక్టర్కు పలువురు అధికారులు తెలిపారు.అందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలను పురపాలక సిబ్బంది ద్వారా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. విద్యుత్ విద్యుపాలతో పాటు త్రాగునీటి సదుపాయాన్ని కల్పించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గోపాల్ నాయక్, పర్యవేక్షకులు యూసుఫ్, తదితరులు ఉన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు, రైతులు

**– రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి**

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరు కమలాకర్**



దుబ్బాక:జూలై19,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి పోతారెడ్డిపేట గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరు కమలాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మరియు రైతులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో భాగంగా రైతు రుణమాఫీ రెండు లక్షలు రూపాయలు ఆనాడు రాహుల్ గాంధీ ప్రకటించారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పెద్ద పండగ వాతావరణంలో రైతులు జరుపుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నవీన్, గ్రామ అధ్యక్షులు మేదరి కిషోర్ సినియర్ నాయకులు బోయిని పరశురాములు,బండారి ఆశగాడు, జిన్నదుబ్బయ్య,బాల గౌడ్, నర్సింలు,మైపాల్ యాదవ్,గోప రాజు,చిట్టబోయిన బాలచంద్రం, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చేసిన ఆనందంలో ప్రజల ఆనందోత్సవాలు

**– భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు మమ్మద్ షబ్బీర్ అలీ**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 19: కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలో పాల్వంచ మండల కేంద్రంలో మరియు బీబీపేట మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్న రైతు రుణమాఫీ సంబరాలు మాచారెడ్డి గ్రామం నుండి గజ్యానాయక్ తాండ రైతు వేదిక వరకు వేలాది మంది రైతులతో ర్యాలీగా బయలుదేరి సంబరాల్లో పాల్గొన్నరు అనంతరం ఎడ్ల బండిపై ఊరేగింపుగా పల్వంచలో మరియు బిబిపేటలో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలి మాట్లాడుతూ,నీతో రుణం తీరిపోయిందని. అప్పు రైతుకు వీడ్కోలు చెప్పింది. గత ప్రభుత్వంలో రైతు కంట కారిన కన్నీటి బొట్టు నేడు ఆనంద బాష్పంగా రూపు మార్చుకున్నది. అన్నారు.నిరాశ అన్నదాతో నాకిక పని లేదని సెలవు తీసుకుంది. ప్రజా పాలనలో తమ ఆలనా పాలన ఇక కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటదన్న నమ్మకం రైతుల కళ్ళల్లో కనబడుతుంది అన్నారు.రాహుల్ గాంధీ వరంగల్ లో జరిగిన రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామన్నారు అది నెటినుండే అమలు ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారు...ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. రుణమాఫీ హామీని నిలబెట్టు కున్నాం అని సగర్వంగా చెబుతున్నాం తున్నం మాట తప్పం మడమ తిప్పం కాంగ్రెస్ మాటే శిలాశాసనం రుణమాఫీ అమలులో తెలంగాణ దేశానికే రోల్ మోడల్అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు ఆంధ్రా లో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు.గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం ఈ రైతు రుణమాఫీ తో ప్రజల్లో తెలిసిపోయింది. మొదటి విడతగా కామారెడ్డి జిల్లాలో 235 కోట్ల 62 లక్షల 46,271 రూపాయల లోపు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసాం కామారెడ్డి నియోజకవర్గానికి 57 కోట్ల 36 లక్షల 20వేల ఐదువందల 17 రూపాయలు రైతు రుణమాఫీ జరిగాయి.కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గ్రామాల్లో దేశ చరిత్ర లో ఏక కాలంలో రుణాలు మాఫీ చేయడంతో గ్రామాల్లో పండగ వాతావరణం. రుణ విముక్తి కావడంతో సంతోషం లో పాలాభిషేకాలు చేస్తున్న రైతన్నలు

# బిచ్కుంద మండల కేంద్రంలో రుణమాఫీ సంబురాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే: తోట లక్ష్మీ కాంతారావు



తెలంగాణ కెరటం జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 19: కామారెడ్డి జిల్లా జూకల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ సంబురాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రైతులతో కలిసి పాల్గొన్నారు.. ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుకు మండల కేంద్రంలో బాణా సంచా కాల్చి,ట్రాక్టర్లు మరియు ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు.. ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ఎడ్ల బండి పై రైతు వేదిక దగ్గరకు చేరుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి రైతులతో కలిసి ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు గారు పాలాభిషేకం చేశారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అన్నం పెట్టే అన్నదాతలను రుణ విముక్తులను చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రిమండలికి జుక్కల్ నియోజకవర్గ రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ దేశంలో రైతుల సంక్షేమం కోసం పని చేసే ఏకైక పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు.. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో ఇక ముందు ఉండబోదని,ఈ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.. రేషన్ కార్డు లేని రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.. లక్షరూపాయల లోపు రుణాలు ఉన్న రైతులకు నిన్న 6 వేల కోట్ల నిధులతో రైతుల రుణ ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసి మాఫీ చేయడం జరిగిందని, ఈ నెల ఆఖరులోగా రూ.1.50 లక్షల రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ మాఫీ చేస్తామని, ఆగష్టు 15 లోగా 2 లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ మాఫీ జరుగుతుందని వివరించారు.. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మొదటి విడుత రుణమాఫీ ప్రక్రియలో భాగంగా జుక్కల్ నియోజకవర్గంలో మొత్తం 15,500 రైతు కుటుంబాలకు 80 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.. కామారెడ్డి జిల్లా మొత్తంలో అత్యధికంగా పిట్లం మండలంలో 3750 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని చెప్పారు.. జూకల్ నియోజకవర్గంలోని రైతులందరూ రుణమాఫీ పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు..

# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన రామంచ దర్గా...

**– ఈనెల 21,22న పెద్ద ఎత్తున ఉర్సు ఉత్సవాలు...**

**– దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీంఖాన్..**



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జులై 19 కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచలో షా అబ్దుల్ రెహ మాన్ జంగే షాహిద్ దర్గా సందల్ ఉత్సవాలు ఈనెల 21నుంచి నుండి ఘనంగా ప్రారంభం అవుతున్నట్లు దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీం ఖాన్ తెలిపారు.జిల్లాలోనే రెండో అతిపెద్దదిగా పేరున్న ఈ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను విద్యుత్ కాంతులతో అందంగా ముస్తాబు చేసినట్లు చెప్పారు.దర్గాలో 21నరాత్రి నుంచి 22న వేకువజాము వరకు ప్రత్యేక ప్రార్ధనలు కొనసాగుతాయని చెప్పారు.వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.సందల్ ఊరేగింపులో పాల్గొని దర్గాలో మొక్కలు తీర్చుకోవాలని కోరారు. దాదాపు 300ఏళ్ల క్రితం ఇస్లాం మత గురువు షా అబ్దుల్ రెహమాన్ ఈ ప్రాంతానికి వచ్చాడనీ,రామంచతో పాటు ఇతర గ్రామాల్లో తిరుగుతూ మత ప్రచారం చేస్తూ ఇక్కడే చనిపోయా డనీ, అప్పటి రామంచ గ్రామ పోలీస్ పటేల్ నర్ర గోపాల్ రెడ్డి తన పొలం నుంచి వ్యవసాయ పనులు చూసుకొని ఇంటికి వస్తుండగా ఒక చోట వెలుతురు కనిపించిందనీ, అదే చోట గోపాల్ రెడ్డి దర్గాను నిర్మించారని గ్రామస్తులు చెబుతుంటారు.అతని కుటుంబీకులు నర్ర వెంకట్ రెడ్డి, అతడి కుమారుడు నర్ర గోపాల్ రెడ్డి,నిర్వాహకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో ఏటా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా మహారాష్ట్ర, హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని గ్రామస్తులు తెలిపారు. భక్తుల కోసం నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు. గ్రామస్తుల సహకారంతో ఏటా నిర్వహిస్తున్నా... దర్గా నిర్వాహకుడు కరీం ఖాన్ దర్గాకు వచ్చే భక్తుల కోసం,గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు కరీం ఖాన్ తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఉర్సు ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించినట్లు చెప్పారు.

## ఫోక్సో చట్టం కేసులో నిందితుడు రిమాండ్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కేసు యొక్క వివరాలు తెలియపరుస్తూ నేరస్థుడైన దాసరి మహేష్ తండ్రి మల్లయ్య ,వయస్సు 26 సంవత్సరాలు, కులం యాదవ్, వృత్తి కిరణా షాప్ నివాస స్థలం నర్సాపూర్ ,జిల్లా మండలం సిద్దిపేట కి చెందిన వ్యక్తి .గత కొంతకాలం నుండి కేసీఆర్ నగర్లో కిరాణా షాప్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడని అట్టి సమయంలో కేసీఆర్ నగర్కు చెందిన మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి అమ్మాయి తల్లిదండ్రులకు తెలవకుండా అమ్మాయిని బయటకు తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడని అమ్మాయి తల్లి తేదీ 11. 7 .2024 రోజున సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి నిందితుడిని తేదీ 19 .7 .2024 నాడు ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు

## చేబర్తి,నర్సన్నపేట గ్రామాలలో పీర్ల ఊరేగింపు



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి జూలై 19: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి, నర్సన్నపేట గ్రామాలలో శుక్రవారం రోజు ఇంటింటికి పీర్ల ఊరేగింపు చేశారు.డప్పు చప్పుళ్లతో ప్రతి ఇంటికి తిరుగుతూ,భక్తులు పీర్ల దర్శనం చేసుకున్నారు.మరికొందరు దట్టీలు కట్టి, మలీదా ముద్దలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు నయీమ్ షరీఫ్,కాజా పాషా,యూసుఫ్ షరీఫ్,సమీర్ షరీఫ్ చిన్నలు,పెద్దలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అండర్ 8, కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రతిభ చాటిన మోర్తాడ్ చతురస్ర పాఠశాల విద్యార్థి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 19 :నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల చతురస్ర ప్రైవేట్ పాఠశాల లో మూడవ తరగతి విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థి రిత్విక్ కరాటే ఛాంపియన్ షిప్ 8, పోటీలో ప్రథమ స్థానం సాధించారని, చతురస్ర పాఠశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ గిరి తెలిపారు. చతురస్ర పాఠశాల ప్రిన్సిపాల్ గిరి మాట్లాడుతూ ఈనెల 14,న, చెన్నైలో జరిగిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ అండర్ 8, పోటీలు నిర్వహించడం చెన్నైలో జరిగిన సౌత్ ఇండియన్ కరాటేఛాంపియన్ షిప్ పోటీల్లో చతురస్ర పాఠశాలకు చెందిన మూడో తరగతి విద్యార్థి మొదీ స్థానంలో రాణించి సర్టిఫికెట్ తో పాటు ఉత్తమ అవార్డు అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చతురస్ర పాఠశాల కు చెందిన విద్యార్థి రిత్విక్ ను ప్రిన్సిపల్ గిరి, ఉపాధ్యాయులు, ప్రతిభ చాటిన రిత్విక్ అవార్డు సాధించడం పట్ల సన్మానించి, అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా మరింత విద్యార్థిని విద్యార్థులను తీర్చి దిద్దుతామని చతురస్ర పాఠశాల ప్రిన్సిపల్ గిరి తెలిపారు.

## అత్యాచారం కేసులో నిందితుడు అరెస్ట్




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ కేసు యొక్క వివరాలు తెలియపరుస్తూ నేరస్తుడైన జాలిగాం శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు సింగరయ్య వయస్సు 24 సంవత్సరాలు కులం చాకలి వృత్తి ప్రైవేటు ఉద్యోగి నివాస స్థలం ఎల్లమ్మ బజార్ హుస్నాబాద్ సిద్దిపేట జిల్లా కి చెందిన వ్యక్తి. సిద్దిపేటకు చెందిన అమ్మాయితో ఇంస్టాగ్రామ్ లో పరిచయం ఏర్పరచుకొని ప్రేమిస్తున్నానని నమ్మబలికి పెళ్లి చేసుకుంటానని శారీరకంగా వాడుకొని పెళ్లి చేసుకోకుండా మోసం చేసినాడు అని ఫిర్యాది దారి అయిన అమ్మాయి సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు తేదీ 23 .06. 2024 నాడు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి నిందితుడిని అత్యాచారం కేసు కింద తేదీ 19 .01 .2024 రోజున రిమాండ్కు తరలించడం జరిగిందని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు

# సమాజంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యం

- అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ లో పోలీస్ శాఖతో సమన్వయంగా పని చేయాలి
- జర్నలిస్టులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం
- ప్రజలకు, పోలీసులకు మధ్య వారధి
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు



తెలంగాణ కెరటం,జులై 19: అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుట్కా, గుడుంబా లాంటి అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు, మైనర్స్ రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, గంజాయి మత్తులో యువత, భూ దందాలు, ఆందోళనలకు గురిచేసే రౌడీ షీటర్ల పై చర్యలు పలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా 30 పోలీస్ ఆక్ట్ యొక్క ప్రాముఖ్యత, మార్కెట్ మరియు రద్దీ గల ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య వివిధ అంశాలపై చర్చించారు. మీడియా సహాయ సహకారాలతో ప్రజలలో అవగాహనా కల్గించి మార్పు తీసుకొని రావచ్చని ఎస్పీ అన్నారు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా మీడియా వ్యవస్థ పని చేయాలనీ అన్నారు. అలానే జిల్లా ఎస్పీ మీడియా నుండి కొన్ని సలహాలు, సూచనలు స్వీకరించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు , ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం మరియు జిల్లాలో గంజాయి డ్రగ్స్ వంటి నిషేహిత మత్తు పదార్థాల నియంత్రణకు షీ టీమ్ మరియు కళా బృందం ద్వారా అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను మీడియా సహకారంతో ప్రజలకు చేర వేయ వలసిందిగా కోరారు. మీడియాతో స్నేహపూర్వ వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఎస్బిసిఐ రాణా ప్రతాప్, ఆర్ ఐ అడ్మిన్ పెద్దయ్య మరియు జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణ ఔత్సాహికుల పాలిట వరం ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్.

- ఔత్సాహికులు 9100678543 నంబర్కు వాట్సప్ లో వివరాలు పంపాలి.
- ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్స్ ద్వారా విస్తృత ప్రచారం.



తెలంగాణ కెరటం,ఉమ్మడి మెదక్ జిల్లా , ప్రధాన ప్రతినిధి జూలై 19: ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3వతేదీ వరకు పంపాలని ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ తెలిపారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డిఎల్పిఓ లకు డిపిఓ లకు ఇంటింటా ఇన్నోవేషన్ 2024 పోస్టర్స్ ను అందించార.ఈ సందర్భంగా ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ మాట్లాడుతూ ఎం పి ఓ డిపిఓ డిఎల్పిఓ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై గ్రామపంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసుకొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశం ఔత్సాహికులకు, విద్యార్థిని విద్యార్థులకు చక్కటి వేదికగా నిలుస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఇన్నోవేషన్,సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని,ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని,గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని ఈడీఎం పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు,2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ కు చెందిన 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు,ఫోన్ నెంబర్,వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100678543 నంబర్ కు వాట్సాప్ చేయాలని తెలిపారు.ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 వరకు ఉందన, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్ లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇంటింటా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ శరత్ ఎం పి ఓ లు డి ఎల్ పి ఓ లు డిపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు.ఇచ్చిన మాట మేరకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్, గిట్టుబాటు ధర వెంటనే అందించాలి

- ఏర్గట్ల మండల బి.ఆర్.ఎస్. నాయకుల డిమాండ్



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 19 :నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎనగందుల రాజాపూర్ణనందం, మాజీ తాజా ఎంపీపీ ఉపేంద్ర, మాజీ సొసైటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ మధు, పలువురు నాయకులు విలేకరుల సమావేశంలో గురువారం మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీ.ఎం.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఏడాదికి 15,000 రైతుబంధు అందిస్తామని, ప్రతి పంటకు బోనస్ 500, కల్పిస్తామని, గిట్టుబాటు ధరలు అందిస్తామని చెప్పి, రైతులకు రుణమాఫీ ఒకేసారి చేయకుండా, విడతల వారీగా అందించడం, రుణమాఫీలో లేనిపోని నిబంధనలు విధించడం, రైతు భరోసా అందించకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని రైతులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎలాంటి నిబంధనలు లేకుండా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా ఒకేసారి అందించాలని, ప్రతి పంటకు బోనస్, గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన నిలబడి రైతాంగం కు ఇచ్చిన ప్రతి హామీ అమలు అయ్యేవరకు ఉద్యమాలను కొనసాగిస్తామని ఏర్గట్ల మండల బి.ఆర్.ఎస్. పార్టీ మండల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో సరికొత్త విధానం

- 3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన
- 4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్.. విద్యార్థులకు రవాణా సదుపాయం
- విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందిచాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 19: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్రా వెంకటేశం, ఇతర అధికారులకు సీఎం సూచించారు.
ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కు సమాంతరంగా అన్ని చోట్లా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం ఈ మేరకు సూచనలు చేశారు.అంగన్ వాడీలకు సింగిల్ టీచర్ చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.రెసిడెన్షియల్స్ కు రవాణా సదుపాయం 3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సీఎం సూచించారు.విద్యావేత్తలతో చర్చించాక పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చెప్పారు. సీఎస్ఆర్ ఫండ్స్ తోనూ.. పాఠశాల్లో వసతులు, సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ( సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## రాంపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి, చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 19 ,జుక్కల్యకవర్గంలోని పిట్లం మండలం రాంపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్,పార్టీ సీనియర్ నాయకులు మందడి బలరాం రెడ్డి ఆధ్వర్యంలో పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాకలి మైసయ్య,మాజీ వార్డ్ మెంబర్ గుంట హనుమన్లు,రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంబు రెడ్డి,కాటేపల్లి రాజు,మాడ గంగారం,మేంగారం లక్ష్మయ్య,కాటేపల్లి సత్తయ్య,గుల సాయిలు,పెద్దబోయిన లక్ష్మయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి పాల్వంచ బీబీపేట మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నరైతు రుణమాఫీ సంబరాలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 19: మాచారెడ్డి గ్రామం నుండి గజ్యనాయక్ తాండ రైతు వేదిక వరకు వేలాది మంది రైతులతో ర్యాలీగా బయలుదేరి సంబరాల్లో పాల్గొన్నరు అనంతరం ఎడ్ల బండిపై ఊరేగింపుగా పల్వంచలో మరియు బిబిపేటలో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నీతో రుణం తీరిపోయిందని. అప్పు రైతుకు వీడ్కోలు చెప్పింది. గత ప్రభుత్వంలో రైతు కంట కారిన కన్నీటి బొట్టు నేడు ఆనంద బాష్పంగా రూపు మార్చుకున్నది. అన్నారు నిరాశ అన్నదాతో నాకిక పని లేదని సెలవు తీసుకుంది. ప్రజా పాలనలో తమ ఆలనా పాలన ఇక కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటదన్న నమ్మకం రైతుల కళ్ళల్లో కనబడుతుంది అన్నారు రాహుల్ గాంధీ వరంగల్ లో జరిగిన రైతు డిక్లరేషన్ లో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామన్నారు అది నెటినుండే అమలు ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పారు...ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు రుణమాఫీ హామీని నిలబెట్టు కున్నాం అని సగర్వంగా చెబుతున్నాం మాట తప్పం మడమ తిప్పం కాంగ్రెస్ మాటే శిలాశాసనం రుణమాఫీ అమలులో తెలంగాణ దేశానికే రోల్ మోడల్అన్నారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు ఆంధ్రా లో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం ఈ రైతు రుణమాఫీ తో ప్రజల్లో తెలిసిపోయింది మొదటి విడతగా కామారెడ్డి జిల్లాలో 235 కోట్ల 62 లక్షల 46,271 రూపాయల లోపు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసాం కామారెడ్డి నియోజకవర్గానికి 57 కోట్ల 36 లక్షల 20వేల ఐదువందల 17 రూపాయలు ఈరోజు రైతు రుణమాఫీ జరిగాయి కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గ్రామాల్లో దేశ చరిత్ర లో ఏక కాలంలో రుణాలు మాఫీ చేయడంతో గ్రామాల్లో పండగ వాతావరణం. రుణ విముక్తి కావడంతో సంతోషం లో పాలాభిషేకాలు చేస్తున్న రైతన్నలు...

## పెండింగ్ డి ఎ లను వెంటనే విడుదల చేయాలి.

- టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు
- ప్రణీద్ కుమార్.



తెలంగాణ కెరటం,ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 19: ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డి ఎ లను వెంటనే విడుదల చేయాలని టిఆర్టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామాయంపేట పట్టణంలోని యుపిఎస్ దామరచెరువు పాఠశాలలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ 4 డి ఎ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 40% ఫిట్ మెంట్ తో %ూ=జ% ని ప్రకటించాలి. లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను వెంటనే పదోన్నతుల ద్వారా బర్తీ చేయాలి ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ కార్మికులను నియమించాలి.ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించాలి.ఈ సమావేశంలో నూతనంగా ఎస్ జి టి నుండి ఎస్ ఏ లుగా మరియు %ూూ% హెచ్ఎం గా పదోన్నతి పొందిన టిఆర్టిఎఫ్ సంఘ భాద్యులను టిఆర్టిఎఫ్ రామాయంపేట,నిజాంపేట మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరేని రవీందర్ గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మోహన శర్మ, రామాయంపేట మండల మాజీ అధ్యక్షుడు ఇంద్రసేనా చారి, మాజీ ప్రధాన కార్యదర్శి శేఖర్, నిజాంపేట మండల అధ్యక్షుడు నవీన్ రత్నాకర్ జిల్లా నాయకులు నాగేందర్, రమేష్, వెంకట్ రెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం ఊరి చెరువులో పడి మహిళా ఆత్మహత్య



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 19: కామారెడ్డి జిల్లా పిట్ల మండల కేంద్రంలోని ఊర చెరువులో శుక్రవారం నాడు మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు పిట్లం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నిరేష్ కుమార్ తెలిపారు. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మృతురాలు సంగారెడ్డి జిల్లా కల్లేరు మండలం బిబిపేట గ్రామానికి చెందిన బేగరి సాయిలు భార్య సాయవ్వ గా గుర్తించినట్లు అయన తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసును నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం బాన్స్వాడ ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

# అధికారులు మరింత బాధ్యతగా పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం



శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ తో కలిసి మంత్రి సీతక్క డీఆర్డీఓ, డీపీఓ లతో శుక్రవారం నాడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాకాలంలో చేపట్టాల్సిన చర్యలు, గ్రామీణ ఉపాధి హామీ పనులు, వన మహోత్సవం అమలుపై మార్గనిర్దేశం చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతు..వర్షాకాలంలో అధికార యంత్రంగమంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలకు కారణమయ్యే దోమల నివారణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామాల్లో జ్వరాలు వెలుగు చూసిన ...వెంటనే ఇంటింటి ఫివర్ సర్వేలు చేపట్టాలన్నారు. వైద్య సిబ్బందితో సమన్వయం చేసి మలేరియా, డెంగ్యూ టెస్టింగ్ కిట్లను గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు అత్యంత సామీప్యంగా ఉండే పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ లో పనిచేయడాన్ని అదృష్టంగా భావించాలని తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం, స్వచ్ఛదనం పెంచి గ్రామాలను అందంగా, ఆరోగ్యంగా తీర్చిదిద్దాలన్నారు. అందు కోసం వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. పంచాయతీ రాజ్ యంత్రాంగం ఏకకాలంలో కదిలితే గ్రామాలు సమూలంగా మారుతాయని ఆకాంక్షించారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలకు చెక్ పెట్టేందుకు గ్రామాల్లో చేస్తున్న పారిశుధ్య పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని ఆదేశాలు జారిచేసారు. ప్రతి పదిరోజులకొకసారి మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని సూచించారు. తాగు నీటి లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో గుంతలను పూడ్చి వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల నివారణ కోసం గ్రామాల్లో ప్రతి సాయంత్రం విధిగా ఫాగింగ్ చేయించాలన్నారు. ఈ నెలాఖరు లోపు గ్రామాల్లో మార్పు కనిపించేలా జిల్లా అధికారులు కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాల్లో మార్పు కనిపించకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ పరిస్థితులను అధికారులు కొని తెచ్చుకోవద్దన్నారు.

గ్రామాల్లో పచ్చదనం పెంచేందుకు వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఫలసహాయం అందించే మొక్కలకు అధిక ప్రాధన్యత నివ్వాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి పండ్ల మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాలకు దూరంగా పండ్ల మొక్కలు నాటి కోతుల బెడద నివారించాలన్నారు. జిల్లా కలెక్టర్లు, అటవి అధికారులతో చర్చించి అడవుల్లోని ఖాళీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు హక్కులు కల్పించాలన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ అనుబంధ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు మంత్రి సీతక్క. డీఆర్డీఓ, డీపీఓ లు లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేస్తేమంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పది గ్రామాలను ఓ క్లస్టర్ గా ఏర్పాటు చేసి..అధికారులకు భాధ్యతలు అప్పజెప్పలన్నారు. శాఖకు మంచి పేరు తెచ్చేలా, ప్రజలకు మేలు జరిగేలా అధికారులు నిబద్ధతో పనిచేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. గ్రామాల్లో తాగు నీరు, పారిశుద్యం, తడి చెత్త పోడి చెత్త నిర్వహణ, ఉపాధి హామీ పనుల అమలు వంటి అంశాల్లో అధికారులకు పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేసారు. ఆయా రంగాలపై చెక్ లిస్టును రూపొందించి..జరుగుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని సూచించారు.

# మా సమస్యలు పరిష్కరించండి

## - ప్రజావాణిలో దరఖాస్తుదారులు



హైదరాబాద్, జూలై 19:: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 545 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 95 , పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 84 , విద్యుత్ శాఖ కు సంబంధించి 82, హౌజింగ్ కు సంబంధించి 79 దరఖాస్తులు, పంచాయతి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబందించి 47, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# రైతులకు డబుల్ బొనాంజా.. వెంటనే కొత్త రుణాల మంజూరు.. భట్టి కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి భాగం

(9 నగర నియోజకవర్గాల్లో రైతు రుణాలు లేవు) 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లు జమ చేసింది. దీంతో ఆ కుటుంబాలన్నీ రుణవిముక్తం అయ్యాయి. లక్ష రుణమాఫీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో అందోల్ నియోజకవర్గం నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. అందోల్ నియోజకవర్గంలో 19,186 రైతు కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు చెందిన రూ.107.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలో 18,101 రైతు కుటుంబాలకు చెందిన 18,907 మంది రైతులకు చెందిన రూ.106.74 కోట్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 17,270 రైతు కుటుంబాలకు చెందిన 18,196 మంది రైతులకు చెందిన రూ.103.02 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి.ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారని, రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పని చేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈ రోజు మరుపురాని రోజని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వ తేదీన వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని, నాడే రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 2023, సెప్టెంబరు 17వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేతల హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి అన్నారు. అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు హామీ ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మాట తప్పని, మడమ తిప్పని నాయకురాలిగా, తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకునేలా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

పదేళ్లలో రూ.21 వేల కోట్లను మించల

%మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండు సార్లు మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0 నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు నెల పూర్తికాక ముందే రూ.31 వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబర్ ఏడో తేదీనే ప్రమాణ స్వీకారంచేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబరు 9వ తేదీనేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023, డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

**అపోహలు సృష్టించేందుకు యత్నాలు..**

రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేషన్ కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమేనన్నారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని, రుణమాఫీకి పాస్‌బుక్కే కొలబద్ద అని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. భూమి ఉండి, ఆ భూమికి పాస్‌బుక్ ఉండి, పాస్‌బుక్‌పై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ విషయంలో కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దని, దీనిపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్యలేని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అధికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, అలా అంగీకరించినందుకు బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు.

**వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా రైతు**

%వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మంచి రైతు అని, ఆయన స్వయంగా వ్యవసాయం చేస్తారని, ఏ సమయం వచ్చినా, సందర్భం వచ్చినా రైతు సమస్యలపైనే మాట్లాడుతుంటారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలను తెలుసుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సి ఉంటే, గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకు రూ.7 వేల కోట్లు వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం జీతాలు సరిగా ఇవ్వలేకపోయిందని, ఆర్థిక ఇబ్బందులున్నా ఎనిమిది నెలల కాలంలోనే రూ.29 వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రుణమాఫీ చేయలేమంటూ మాకు సవాల్ విసిరిన వారిని రాజీనామా చేయమని తాము అడగమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదని సవాళ్లు విసిరిన వారు గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**కృతజ్ఞత తీర్మానం**

%రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకున్నందున సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లకు ధన్యవాదాలు తెలుపుదామా అని ముఖ్యమంత్రి రైతు వేదికల్లో ఉన్న రైతులను అడిగారు. అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లతో ఆమోదం తెలపడంతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలకు కృతజ్ఞత తీర్మానాన్ని ఆమోదించారు. త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

**పది మంది రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత**

రూ.లక్ష రుణమాఫీ అయిన పది మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ది చెన్నమ్మ (తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్ (చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి (లేమూరు), బండి జగదాంబ (గూడూరు), ఎర్రా అండాలు (ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య (పెద్ద ఎల్కచర్ల–జిల్లేడ్ చౌదరిగూడ మండలం), గొడుగు చెన్నయ్య (అగిర్యాల–కొందుర్గ్ మండలం), మారమోని యాదమ్మ (తుమ్మలూరు–మహేశ్వరం మండలం), అరకోటం శారద (ముక్తమదారం–కడ్తాల్ మండలం), విట్యాల అండాలు (కృష్ణ నగర్–ఫరూఖ్ నగర్ మండలం), మల్లిగారి మాణిక్య రెడ్డి (గోపులారం–శంకర్‌పల్లి మండలం) రుణమాఫీ చెక్కులు అందుకున్నారు

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన రైతులు

%రుణమాఫీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వేదికల వద్ద ఉన్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఖమ్మం జిల్లా వి.వెంకటాయపాలెం నుంచి కుతుంబాక సీతారాం, నాగర్ కర్నూల్ జిల్లా రామాపురం నుంచి రాములమ్మ, నల్గొండ జిల్లా నుంచి తిప్పర్తి రాజు, సంగారెడ్డి నుంచి కర్రోళ్ల శివయ్య, నారాయణపేట జిల్లా ధన్వాడ నుంచి కురువ లక్ష్మి, నిజామాబాద్ జిల్లా బోధన్ నుంచి రవి, ఆదిలాబాద్ జిల్లా తాంసీ నుంచి గుర్రి మహేందర్ తదితరులు సీఎంతో మాట్లాడారు.రుణమాఫీ చేసినందుకు సంతోషం వ్యక్తం చేసిన రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# 1104 ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో స్టార్ హాస్పిటల్స్ నానక్ రామ్ గూడ మరియు బంజారా హిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో మింట్ కాంపౌండ్ హైదరాబాద్ లో ఉన్న విద్యుత్ కార్మిక భవన్ 1104 యూనియన్ కేంద్ర కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. యూనియన్ అదనపు కార్యదర్శి జి వరప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, స్టార్ హాస్పిటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి వైద్య శిబిరం ప్రాముఖ్యత, సమాజంలో ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని కోరారు.డాక్టర్ నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులకు కార్మికులకు మరియు ఆర్టిజన్స్ కు మధుమేహం, రక్తపోటు పరీక్షలు అదేవిధంగా ఆరోగ్య సూచనలు చేశారు.చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నందన్ ఆధ్వర్యంలో ఈసీజీ మరియు 2డి ఈకో పరీక్షలు నిర్వహించారు. ఆర్థోపెడిషియన్ డాక్టర్ అభిషేక్ ఆధ్వర్యంలో ఎముకల పటిష్టత కొరకు ఇతర ఆరోగ్య సమస్యలపై సూచనలు ఇచ్చారు. దాదాపుగా 350 మంది ఉద్యోగులు భాగస్వాములు అయ్యారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక అధ్యక్షులు సుధీర్, సలహాదారులు జనార్దన్ రెడ్డి, అతిథులుగా ఎస్పీడీసీఎల్ అధ్యక్షులు ఏ. వేణు, అదనపు కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రావు ఇతర కార్మికులు, పెన్షనర్లు, హాస్పిటల్ సిబ్బంది నరేష్ మరియు కృష్ణ ప్రసాద్, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్టాపూర్ లో దొంగల బీభత్సం రైతు ఇంట్లో భారీగా నగలు చోరీ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 19 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన పుంచెట్టి లింగన్న అనే రైతు ఇంట్లో దొంగతనం జరిగి నగలు గుర్తుతెలియని వ్యక్తులు నగలు దొంగిలించినట్లు బాల్కొండ మండల ఎస్సై యాసిర్ అరాఫత్ కు బాధితుడు లింగన్నఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై, చోరీకి గురైన మున్నూరు కాపు కులానికి చెందిన పుంచెట్టి లింగన్న ఇంటికి వచ్చేసి దొంగతనం జరిగిన సంఘటన పరిశీలించారు. ఉదయం 10, 45 నిమిషాలకు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనుల నిమిత్తం పొలం కు వెళ్లినట్లు లింగన్న పోలీసులకు తెలియజేశారు.

పొలం పనులు చేసుకుని మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు పగలగొట్టి ఉన్నాయని, ఇంటి లోపలికివెళ్లి చూడగా ఇంట్లోని బీరువా తెరిచి ఉందని, బీరువాలో ఉన్న బంగారుకమ్మలు, బంగారు కడెం, బంగారు చైను, బంగారు గుండ్లు, బంగారు తీగ, ఉంగరం, మొత్తం ఎనిమిది తులాల ఐదు మాసాల బంగారం దొంగతనానికి గురి అయ్యిందని బాధితులు పోలీసులకు విన్నవించారు.

ఈ సందర్భంగా బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్ మాట్లాడుతూ, దొంగతనం గురైనసంఘటన స్థలంను పరిశీలించి, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు బాల్కొండ ఎస్సై తెలిపారు.

# కేసీఆర్ పాలన రైతాంగానికి స్వర్ణయుగం

- రుణ మాఫీ పేరుతో రైతు బంధుకు స్వస్తి పలికే కుట్రలు
- హరీష్ రావు గారిని రాజీనామా చేయమనే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదు
- రైతాంగ సంక్షేమానికి రూ. 1 లక్ష 20 వేల కోట్ల నిధులు వెచ్చించిన బీఆర్ఎస్
- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్



రైతు రుణమాఫీ పేరుతో రైతు బంధు పథకానిక స్వస్తి పలకందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయంలో రైతాంగ సంక్షేమానికి రూ. లక్ష 20 వేల కోట్లు కేటాయించిందన్నారు.

కేసీఆర్ పాలన సాగుకు స్వర్ణయుగం అన్నారు. లక్ష కోట్లకు పైగా సంక్షేమం రైతాంగం కోసం ఖర్చు చేసిందని తెలిపారు. మొత్తం లక్ష 20 వేల కోట్లలో రూ. 69 లక్షల రైతులకు రూ. 72,972 కోట్ల రైతు బంధు లక్షా 11 వేల మందికి రూ. 6,488 కోట్ల రైతుబీమా రెండు దఫాల్లో రూ. 29,144.61 కోట్ల రుణమాఫీ

ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11.401 కోట్లుదాదాపు 40 లక్షల పైచిలుకు రైతులు లక్ష లోపు పంట రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందికే మాఫీ చేయడం ఎంటనీ కాంగ్రెస్ సర్కార్ ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో మాఫీ చేసిన దానిలో కేవలం పావు శాతం మాత్రమే కాంగ్రెస్ చేసిందన్నారు. బీఆర్ఎస్ హయంలో లక్ష లోపు రుణమాఫీకి రూ. 19 వేల కోట్లు అవసరం కాగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 6098 కోట్ల మాత్రమే మాఫీ చేసిందన్నారు. డిసెంబర్ 9న చేస్తామని, ప్రతి ఒక్క రైతుకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి గద్దెకెక్కిన తరువాత కొర్రీలు పెడుతూ రైతుల సంఖ్యను తగ్గిస్తుందన్నారు.మరీ ముఖ్యంగా రైతు బంధుకు డబ్బులు ఇంత వరకు ఖాతాల్లో జమ చేయలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో జూన్ నెలలోనే రైతుబంధు డబ్బులు రూ. 11 వేల కోట్లు విడుదల చేస్తే.. జూలై నెలాఖరుకు వచ్చిన ఇంకా విడుదల చేయలేదని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఇస్తుందో లేదో తెలియలేదన్నారు. హరీష్ రావు ను రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని స్పష్టం చేశారు. 6 గ్యారెంటీల్లోని 13 హామీలు, రైతు రుణమాఫీ చేస్తే హరీష్ రావు సవాల్ విసిరితే స్వీకరించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి లేదని దుయ్యబట్టారు. 7 మాసాలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు కాలేదన్నారు. రూ. 31 వేల కోట్ల రుణ మాఫీలో కేవలం రూ. 6 వేల కోట్లు మాత్రమే చేశారని తెలిపారు. ఆగష్టు 15 లోపు 6 గ్యారంటీలు అమలు చేసి మిగత రూ. 25 వేల కోట్ల రుణ మాఫీ చేసి అప్పుడు రాజీనామా గురించి మాట్లాడాలన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దేవరకద్ర, జూలై19(వుదయం ప్రతినిధి): పానుగల్ మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామానికి చెందిన పసుపుల ఖాసీం ఇటీవలగుండెపోటుతో మృతి చెందాడు. 2002–03 విద్యా సంవత్సరంకు సంబంధించిన కేతేపల్లి ఉన్నత పాఠశాల 10వ తరగతికి చెందిన స్నేహితులు శుక్రవారం ఖాసీం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆర్థిక సహాయంగా 61, 500 రూపాయలు,

క్వింటల్ బియ్యంను మృతుడి భార్యకు అందజేశారు. భవిష్యత్ లో కూడా సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబసభ్యులకు సూచించారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net